RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




హైదరాబాద్ | 08 ఫిబ్రవరి 2026 ఆదివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:210

# గోదావరి జలాల ద్వారా


## తాండూరు, పరిగి, వికారాబాద్ ప్రాంతాలను సస్యశ్యామలం చేస్తా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి











**వికారాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**గోదావరి జలాల ద్వారా తాండూరు, పరిగి, వికారాబాద్ ప్రాంతాలను సస్యశ్యామలం చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అలాగే, వచ్చే మూడేళ్లలో మక్తల్ -- నారాయణపేట -- కొడంగల్ ఎత్తిపోతల పథకం పూర్తి చేసి 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు.

"ప్రజా పాలన- ప్రగతి బాట" కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ జిల్లా నారాయణపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. లక్ష్మీదేవిపల్లిలో రిజర్వాయర్ నిర్మాణానికి సంబంధించి భూసేకరణ పనులతో పాటు అవసరమైన ప్రణాళికలను చేపడుతామని ప్రకటించారు. తాండూరు పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులతో పాటు కాగ్నా నది నుంచి మంచినీటిని అందించే కార్యక్రమాలను పూర్తి చేస్తామని చెప్పారు. సంవత్సరం తిరిగేలోపు అప్పా జంక్షన్ నుంచి మన్నె గూడ, అక్కడి నుంచి తాండూరు వరకు రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తామన్నారు.

తెలంగాణ మణిహారంగా రీజినల్ రింగ్ రోడ్, అలాగే రేడియల్ రోడ్లను పూర్తి చేస్తామని, రాబోయే రోజుల్లో వికారాబాద్ అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా మారబోతోందన్నారు.

అనేక సమస్యలను అధిగమిస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతోందని, ప్రజలంతా సహకరించాలని కోరారు. తెలంగాణలో ప్రధానంగా రైతాంగం, నిరుద్యోగ యువత, మహిళలు ప్రాధాన్యంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చెబుతూ ముఖ్యమంత్రి వాటిని వివరించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వికారాబాద్ జిల్లాలోని 6,650 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి కింద 567.69 కోట్ల రూపాయల చెక్కును మహిళా ప్రతినిధులకు అందజేశారు.

ఈ బహిరంగ సభలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు , శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి తో పాటు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ నాంపల్లిలోని ఫోరెన్సిక్ ల్యాబ్‌లో అగ్నిప్రమాదం





హైదరాబాద్ ఫిబ్రవరి 7 ;హైదరాబాద్ నాంపల్లిలోని ఫోరెన్సిక్ ల్యాబ్‌లో జరిగిన అగ్నిప్రమాదంపై సెంట్రల్ జోన్ డీసీపీ శిల్పవల్లి స్పందించారు. నేర పరిశోధనకు సంబంధించిన ఫైల్ ఎవిడెన్స్ ల్యాబరేటరీ మొత్తం ఇక్కడి నుంచే ఆపరేషన్ జరగుతుందని తెలిపారు. ఈ ల్యాబ్‌లోని ఏ ఫైల్స్ తగలబడ్డాయో ఇంకా స్పష్టత రాలేదని పేర్కొన్నారు. ఉదయం 10.30 గంటల ప్రాంతంలో అగ్ని ప్రమాదం జరిగిందని డీసీపీ శిల్పవల్లి తెలిపారు. మొదటి అంతస్తులో పొగ రావడం గమనించిన ఆఫీస్ బాయ్.. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించాడని పేర్కొన్నారు. అప్పటికి ఇంకా ఆఫీసు పూర్తిగా ఓపెన్ కాకపోవడంతో కేవలం నలుగురు సిబ్బంది మాత్రమే ఉన్నారని.. వారంతా బయటకు వచ్చేశారని చెప్పారు. ఫైర్ యాక్సిడెంట్‌పై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని ఐదు ఫైరింజన్లతో మంటలను ఆర్పివేశారని తెలిపారు. ప్రస్తుతం మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చాయని పేర్కొన్నారు. ఇంకా లోపలికి వెళ్లడానికి కుదరడం లేదని.. ల్యాబ్‌లో ఏ ఫైల్స్ తగలబడ్డాయో ఇంకా స్పష్టత రాలేదని చెప్పారు.ఓటుకు నోటు కేసుకు సంబంధించిన కీలక ఆధారాలున్న తెలంగాణ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబరేటరీ అగ్నిప్రమాదంలో పలు కీలక ఫైల్స్ దగ్ధమైనట్లు సమాచారం.నేర పరిశోధనకు సంబంధించిన ఫైలు ఎవిడెన్స్ ల్యాబరేటరీ మొత్తం ఇక్కడి నుండే ఆపరేషన్ జరుగుతుంది.ఏ ఫైల్స్ తగలబడ్డాయో ఇంకా స్పష్టత లేదు

మెగా హెల్త్ క్యాంప్

ఫిబ్రవరి 8 ఆదివారం. ఉదయం 8 గంటలనుండి ప్రారంభం

బడిచోడి సుల్తాన్ బజార్ మెట్రో పిల్లర్ నంబర్ 1191



ప్రజాబలం

08 ఫిబ్రవరి 2026 ఆదివారం

# ఎప్‌స్టీన్ ఫైల్స్.. అంతులేని కథ

ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన జెఫ్రీ ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణం సెగలు ఇప్పుడు ఒక్కొక్క దేశాన్ని తాకుతున్నాయి.. అమెరికాలో సంచలనం సృష్టించిన జెఫ్రీ ఎప్‌స్టీన్ కేసులోని రహస్య పత్రాలను 'ఎప్‌స్టీన్ ఫైల్స్' అంటున్నారు. ఇటీవల అమెరికా ప్రభుత్వం ఈ పత్రాలను బహిర్గతం చేయడంతో ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఎప్‌స్టీన్ అమెరికన్ బిలియనీర్. మైనర్ బాలికలను లైంగిక అక్రమ రవాణా చేసినట్లు నిర్ధరణ అయింది. 2019లో ఎప్‌స్టీన్ జైలులో ఉండగానే ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా సేకరించిన కోర్టు పత్రాలు, సాక్ష్యాలు, విమాన ప్రయాణ వివరాలు, కాంటాక్ట్ లిస్టులను ప్రభుత్వం విడతల వారీగా విడుదల చేస్తూ వస్తోంది.అమెరికా, బ్రిటన్ ఇలా ఎన్నో దేశాలను వణికిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లోని కుబేరుల్ని సైతం షేక్ చేస్తున్న అంశం ఎప్‌స్టీన్ ఫైల్స్. చాలా ఏళ్లుగా ఈ విషయంలో చర్చ జరుగుతూనే ఉన్న.. ఇటీవల వరుసగా ఇందులోని విషయాలు బయటకు వచ్చాయి. అప్పటివరకు వీటి గురించి బహిరంగంగా మాట్లాడని సెలబ్రిటీలు, సెలబ్రిటీలు భార్యలు కూడా ఇప్పుడు మాట్లాడుతున్నారు. ఇప్పుడు ఈ రొచ్చు బాలీవుడ్‌కి తాకింది. హిందీ సినిమాకు చెందిన ఇద్దరి పేర్లు ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ఉన్నాయంటూ ప్రచారం జరుగుతోంది. వారే దర్శక నటుడు అనురాగ్ కశ్యప్, దీపక్ చోప్రా. దీంతో ఇప్పుడు బాలీవుడ్‌లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.ఎప్‌స్టీన్‌కు సంబంధించిన ఓ ఈవెంట్ కోసం అనురాగ్ కశ్యప్ 2017లో బీజింగ్ వెళ్లారంటూ పుకార్లు వచ్చాయి. వీటిపై అనురాగ్ కశ్యప్ స్పందించి ఖండించారు. "వక్తగా నాకు నెలకు చాలా ఆహ్వానాలు వస్తుంటాయి. అరుదుగా వాటిపై స్పందిస్తుంటా. అయితే నా జీవితంలో ఇప్పటివరకూ బీజింగ్ వెళ్లలేదు" అని క్లారిటీ ఇచ్చేశారు. ఇక దీపక్ చోప్రా మాట్లాడుతూ నేనెప్పుడూ నేరపూరిత కార్యకలాపాల్లో భాగం కాలేదు. ఎప్‌స్టీన్‌తో నా పరిచయం పరిమితమైనది. వివాదాస్పద లైంగిక నేరాల ఘటనతో నాకు సంబంధం లేదు అని చెప్పేశారు.అయితే ఈ పత్రాల్లో ప్రపంచ ప్రఖ్యాత వ్యక్తుల పేర్లు ఉండటం కలకలం రేపుతోంది. అయితే, ఒక వ్యక్తి పేరు ఈ ఫైల్స్‌లో ఉన్నంత మాత్రాన అతను నేరం చేసినట్లు కాదు. కొందరు కేవలం ఆయనకు తెలిసిన వారు, లేదంటే ఆయన విమానంలో ప్రయాణించిన వారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ ఫైల్స్‌ను పూర్తిగా విడుదల చేసేందుకు ఉద్దేశించిన బిల్లుపై ఇటీవల సంతకం చేశారు. దీనివల్ల దాదాపు 30 లక్షల పేజీల డాక్యుమెంట్లు, 2 వేల వీడియోలు బయటకు వచ్చే అవకాశం ఉంది. అప్పుడు ఇంకా చర్చ జరుగుతుం ప్రభుత్వాన్ని తాకాయి. ఇప్పటికే ఎప్‌స్టీన్‌తో సంబంధాలపై బిల్‌గేట్స్ స్పందించి.. బాధితులకు క్షమాపణలు చెప్పగా.. ఇప్పుడు బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ అందరికీ సారీ చెప్పారు. ముఖ్యంగా ఎప్‌స్టీన్‌తో అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలు ఎదుర్కొంటున్న పీటర్ మాండెల్సన్‌ను గతంలో అమెరికాకు బ్రిటన్ రాయబారిగా నియమించినందుకుగాను ఆయన పశ్చాత్తాపం వ్యక్తం చేశారు. ఎప్‌స్టీన్ బాధితులకు జరిగిన అన్యాయాన్ని దృష్టిలో ఉంచుకుని ఆయన ఈ క్షమాపణలు తెలిపారు.అమెరికాలో బ్రిటన్ రాయబారి వంటి అత్యంత కీలకమైన పదవిని పీటర్ మాండెల్సన్‌కు కట్టబెట్టడం అప్పట్లో పెద్ద చర్చకు దారితీసింది. అయితే మాండెల్సన్ తనవద్ద అబద్ధాలు చెప్పి ఆ పదవిని దక్కించుకున్నారని ప్రధాని కీర్ స్టార్మర్ ఆరోపించారు. జెఫ్రీ ఎప్‌స్టీన్ తనకు అంతగా పరిచయం లేని వ్యక్తి అని, అతనితో ఎలాంటి లోతైన సంబంధాలు లేవని మాండెల్సన్ నమ్మించారని ప్రధాని వెల్లడించారు. ఆయన మాటలను నమ్మి చేసిన నియామకం ఇప్పుడు ప్రభుత్వానికి తలవంపులు తెచ్చిందని స్టార్మర్ అంగీకరించారు.పీటర్ మాండెల్సన్ 2024 డిసెంబరులో రాయబారిగా బాధ్యతలు చేపట్టారు. అయితే 2008లోనే ఎప్‌స్టీన్ లైంగిక నేరాల కేసులో దోషిగా తేలినప్పటికీ.. మాండెల్సన్ ఆయనతో స్నేహాన్ని కొనసాగించినట్లు కొన్ని ఈమెయిల్స్, మరికొన్ని పత్రాలు బయటకు వచ్చాయి. ఇలా వీరిద్దరి మధ్య ఉన్న సంబంధంలోని చీకటి కోణాలు వెలుగులోకి రావడంతో స్టార్మర్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి పెరిగింది. ఈ పరిణామాల నేపథ్యంలోనే గతేడాది సెప్టెంబరులో ప్రధాని కీర్ స్టార్మర్ పీటర్ మాండెల్సన్‌ను పదవి నుంచి తొలగించారు.అమెరికా ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన మరిన్ని పత్రాలు మాండెల్సన్ చుట్టూ ఉచ్చును మరింత బిగించాయి. 2008 ప్రపంచ ఆర్థిక సంక్షోభం సమయంలో బ్రిటన్ ప్రభుత్వానికి సంబంధించిన కొన్ని అత్యంత సున్నితమైన సమాచారాన్ని మాండెల్సన్ ఎప్‌స్టీన్‌తో పంచుకున్నట్లు ఈ పత్రాలు తెలుపుతున్నాయి. దేశ ప్రయోజనాలకు భంగం కలిగించేలా ఒక లైంగిక నేరగాడితో సమాచారాన్ని పంచుకోవడం బ్రిటన్ రాజకీయాల్లో తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తోంది. కేవలం స్నేహం మాత్రమే కాకుండా.. వీరి మధ్య ఆర్థిక లావాదేవీలు కూడా జరిగినట్లు ఆధారాలు లభ్యం అయ్యాయి.2003-2004 మధ్యకాలంలో పీటర్ మాండెల్సన్, ఆయన భాగస్వామి రీనాల్డో అవిలా ద సిల్వాకు సంబంధించిన బ్యాంకు ఖాతాలకు ఎప్‌స్టీన్ సుమారు 75 వేల డాలర్ల (భారత కరెన్సీలో సుమారు రూ. 63 లక్షలకు పైగా) మేర చెల్లింపులు చేశాడని వెల్లడి అయింది. ఇంతటి నేర చరిత్ర ఉన్న వ్యక్తితో ఆర్థిక సంబంధాలు కలిగి ఉండి కూడా, రాయబారిగా కొనసాగడం బాధితులను మరింత ఆవేదనకు గురిచేసిందని ప్రధాని పేర్కొన్నారు.ఎప్‌స్టీన్ ఫైళ్లలో విడుదలైన నగ్న ఫోటోలు, వీడియోలు బ్లర్ చేయకుండా చాలా రోజులుగా ఆన్‌లైన్‌లో ఉన్నాయి. ఈ తప్పు గురించి అమెరికా అధికారులను ముందే హెచ్చరించినా, ఆ కంటెంట్ కొన్ని రోజుల పాటు ఆన్‌లైన్‌లోనే ఉండిపోయింది. దీంతో బాధితులకు భర్తీ చేయలేని నష్టం కలిగింది' అని న్యాయవాదులు అంటున్నారు.ఎప్‌స్టీన్ బాధితులైన అనేక మందిని గుర్తించగలిగే సమాచారం కలిగిన వేలాది పత్రాలలో భాగమని న్యాయవాదులు చెబుతున్న ఫైల్స్‌ను వెరిఫై పరిశీలించింది.ఎప్‌స్టీన్ ఫైళ్లలో భాగంగా దాదాపు 40 వేర్వేరు చిత్రాలు ప్రచురించారని న్యూయార్క్ టైమ్స్ శుక్రవారం రిపోర్ట్ చేసినటప్పుడు బాధితుల సంఘాలు మొదట ఈ విషయం గురించి మాట్లాడాయి.బాధితులు పేర్లు, చిత్రాలను సరిగ్గా సవరించే వరకు వెబ్‌సైట్‌ను మూసివేయాలని కోరిన తర్వాత, సమస్యను త్వరగా పరిష్కరించేందుకు న్యాయశాఖ అంగీకరించిందని మంగళవారం న్యూయార్క్ జడ్జ్ ఒకరు తెలిపారు."సాంకేతిక లేదా మానవ తప్పిదం" కారణంగా ఫైల్స్ అప్‌లోడ్ అయ్యాయని పేర్కొంటూ, న్యాయశాఖ తన వెబ్‌సైట్ నుంచి వేలాది పత్రాలను తొలగించింది . కొత్త అభ్యర్థనలను పరిశీలిస్తూనే ఉందని, అలాగే తదుపరి సవరణ అవసరమయ్యే ఇతర పత్రాలు ఏవైనా ఉన్నాయా అని తనిఖీ చేస్తున్నట్టు ఆ విభాగం తెలిపింది.అంతకుముందు రోజే రిడక్షన్ లోపాలను సరిచేస్తున్నట్లు అమెరికా ప్రభుత్వం పేర్కొన్నప్పటికీ, బుధవారం కూడా చాలా చిత్రాలు ఆన్‌లైన్‌లో ఉన్నాయని వెరిఫై గుర్తించింది. ఈ విషయంపై స్పందన కోసం న్యాయశాఖను సంప్రదించింది బీబీసీ వెరిఫై. రిడక్షన్ చేయని ఫైళ్ల పేర్లను కూడా ఇచ్చింది."జరిగిన నష్టం పూడ్చలేనిది" అని బాధితుల తరపు న్యాయవాది బ్రాడ్ ఎడ్వర్డ్స్ ఒక ప్రకటనలో తెలిపారు.వెరిఫై గుర్తించిన నాలుగు చిత్రాలలో పాక్షికంగా దుస్తులు ధరించిన యువతుల ముఖాలు, శరీరాలు బ్లర్ చేయకుండా కనిపించాయి.ప్రముఖులతో ఎప్‌స్టీన్ సంభాషణలకు సంబంధించిన ఆధారాల కోసం విడుదల చేసిన లక్షల కొద్దీ ఫైళ్లను సాధారణంగా శోధించినప్పుడు అవి కనిపించాయి.కొన్ని పత్రాలలో కొంతమంది ఫోటోలను తొలగించినట్లు కనిపిస్తోంది. కానీ మరోచోట తొలగించలేదు. ఒక పత్రంలో ఒకే చిత్రానికి రెండు వెర్షన్లు ఉన్నాయి. ఒక ఫోటోలో ముఖాన్ని నల్లరంగు చతురస్రంతో కప్పేశారు. మరొక చిత్రంలో ముఖం కనిపిస్తుంది.మరో వీడియోలో ఒకరు షర్ట్‌ను పైకెత్తి కెమెరా వైపు తన రొమ్ములను చూపిస్తున్నట్లు గుర్తించారు.

# వార్డు సమస్యలు తీర్చటానికి జనసేన అభ్యర్థులను గెలిపించండి...



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 7(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:సదాశివపేట/**మున్సిపల్ ఎన్నికలలో భాగంగా జనసేన పార్టీ సదాశివపేట పట్టణంలోని 6వ,7వ, వార్డులలో అభ్యర్థులను ఎన్నికల బరిలో నిలిపింది,తెలంగాణ ప్రజల అభిప్రాయం మేరకు జనసేన పార్టీ వ్యవస్థాపకులు కొణిదెల పవన్ కళ్యాణ్ తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయాలని సూచించారు,

సదాశివపేట పట్టణంలోని 6వ వార్డు అభ్యర్థి యుగ్గెల్లి శ్రావ్య,7వ వార్డు అభ్యర్థి ఎరుకల గోపాల్ జనసేన పార్టీ తరపున బరిలో ఉన్నారు,జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ వార్డులలో ఉన్న ప్రధాన సమస్యలు శ్మశాన వాటికలు,మొరిలు, రోడ్లు, వీధి దీపాలు, మంచినీటి సమస్య, నిరుద్యోగం, వంటి అనేక సమస్యలు తీర్చటానికి జనసేన పార్టీ గ్లాస్ గుర్తుకు ఓటు వేసి తమ అభ్యర్థులను మున్సిపాలిటీకి పంపించాలని కోరారు.


# కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలి

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ మహిళా ఉపాధ్యక్షురాలు గద్దాస్ శైలజ డిమాండ్.



హైద్రాబాద్ ఫిబ్రవరి 7 : కేంద్ర స్థాయిలో ఓబీసీ సంక్షేమాన్ని చూసేందుకు బీసీ ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ మహిళా ఉపాధ్యక్షురాలు గద్దాస్ శైలజ డిమాండ్ చేశారు. శనివారం మీడియా సమావేశం లో దేశంలో బీసీలు 56 శాతం ఉన్నారని, వారి ఆలనా పాలన చూసే నాధుడే లేడని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎసీ మైనార్టీ, మహిళలు వంటి వారికి మంత్రిత్వశాఖలు ఉన్నాయని ఆయన గుర్తుచేశారు. వెంటనే బిసి మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని కోరారు. 56 శాతం జనాభా ఉన్న బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ లేకపోవడం బాధకరమని ఆయన వివరించారు. బిసిలకు ఉపాధి, విద్యలో 27 శాతం అమలు చేస్తున్నారని, జాతీయ బిసి కమీషన్ కార్పోరేషన్లు కూడా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. గత 15 సంవత్సరాల క్రితం బిసి పార్లమెంటరీ కమిటీ కూడా ఏర్పాటు చేశారని, బిసి రిజర్వేషన్లు, ఇతర సమస్యలు ఉన్నాయని ఆయన చెప్పారు. ప్రస్తుతం బిసి ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయడం అత్యవసరమని శైలజ తెలిపారు.ఈకార్యక్రమం లో బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అద్యక్షులు రామంజనేలు, రాజేందర్, నికిల్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం ప్రాంతాల సమస్యలపై ఓవైసి గళం - జగిత్యాలలో ఎంఐఎం ఎన్నికల ప్రచారం







**జగిత్యాల జిల్లా । ప్రజా బలం ప్రతినిధి :** ఫిబ్రవరి 7: జగిత్యాల పట్టణంలో జరుగుతున్న పురపాలక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆల్ ఇండియా మజ్లిస్--ఎ--ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (ఎంఐఎం) రాష్ట్ర అధ్యక్షులు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసి శుక్రవారం సాయంత్రం 6:30 గంటలకు జగిత్యాల పట్టణంలో పర్యటించి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని ఖిలగడ్డ ప్రాంతంలో నిర్వహించిన బహిరంగ ఎన్నికల ప్రచార సభ ఎంఐఎం శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో ఎంఐఎం జిల్లా అధ్యక్షులు ఖాజా లియాఖత్ అలీ, పట్టణ అధ్యక్షులు "సుమేరుఉద్దీన్ ఆజాద్, మున్సిపల్ ఎన్నికల అభ్యర్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని "ఎంఐఎం జిందాబాద్" నినాదాలతో సభా ప్రాంగణాన్ని హోరెత్తించారు.

ముస్లిం కాలనీల సమస్యలపై స్పష్టమైన విమర్శఈ సందర్భంగా అసదుద్దీన్ ఓవైసి మాట్లాడుతూ...జగిత్యాల పట్టణంలోని ఇస్లాంపూర ప్రాంతం నుంచి 31వ వార్డు వరకూ ముస్లిం జనాభా అధికంగా ఉన్న కాలనీల్లో మౌలిక వసతుల సమస్యలు ఏళ్ల తరబడి పరిష్కారం కాకుండా మిగిలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలపై నిరంతరం, నిజాయితీగా పోరాడుతున్న ఏకైక పార్టీ ఎంఐఎం మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. గంజ్ ప్రాంతంలో మస్జిద్ ఎదుట ఉన్న నాలా కారణంగా స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ఇప్పటివరకు నాలాపై స్లాబ్ పనులు చేపట్టకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ముస్లింలు అధికంగా నివసిస్తున్న ప్రాంతాలనే కారణంగా అభివృద్ధి పనుల్లో వివక్ష చూపడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఓవైసి సభలో మండిపడ్డారు.

నిలిచిపోయిన అభివృద్ధి పనులపై ఘాటు వ్యాఖ్యలు జగిత్యాలలో నిర్మాణంలో ఉన్న ఉర్దూ హజ్ హౌస్ గత రెండేళ్లుగా అర్ధాంతరంగా నిలిచిపోయిందని, కేవలం పిల్లర్లు మాత్రమే కనిపించడం దురదృష్టకరమని ఓవైసి ఆవేదన వ్యక్తం చేశారు.ఎంఐఎం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ అంశాన్ని తెలంగాణ ముఖ్యమంత్రికి నేరుగా గుర్తు చేసి హజ్ హౌస్ నిర్మాణాన్ని పూర్తి చేయిస్తామని పార్టీ తరపున హామీ ఇచ్చారు.

విద్య -- వైద్యంపై ఎంఐఎం ప్రత్యేక దృష్టి

ఉర్దూ మీడియం పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత, మౌలిక వసతుల లేమి వల్ల విద్యా ప్రమాణాలు దిగజారుతున్నాయని ఓవైసి తెలిపారు. దీని కారణంగా ముస్లిం విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రతి వర్డ్ లో ప్రభుత్వ దవాఖానాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ గర్ల్స్ కాలేజీకి సరైన రవాణా సౌకర్యాలు కల్పించాలని కోరారు.

ప్రజల డిమాండ్లు -- ఎంఐఎం కార్యాచరణఎంఐఎం అధికారంలోకి వచ్చిన వెంటనే చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఓవైసి స్పష్టమైన హామీలు ఇచ్చారు.నాలా అభివృద్ధి పనులు పూర్తి చేసి గందరగోళ నీరు ఇళ్లలోకి రాకుండా చర్యలు మితే పానీ (మంచినీళ్ళ బావి) వద్ద బస్ స్టాప్ నిర్మాణం

ఇస్లాంపూర 31వ వార్డులో సీసీ రోడ్ల విస్తరణ ముస్లిం కమ్యూనిటీ హాల్‌కు మంజూరైన నిధుల సమర్థ వినియోగం

ప్రాథమిక పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి"ఓటర్లుగా కాదు... నాయకులుగా ఎదగాలి"

దేశ రాజకీయాల్లో ముస్లింలను కేవలం ఓటు బ్యాంక్‌గా మాత్రమే చూస్తున్నారని, స్వతంత్ర రాజకీయ నాయకత్వం బలపడినప్పుడే ముస్లింల హక్కులు సాధ్యమవుతాయని అసదుద్దీన్ ఓవైసి స్పష్టం చేశారు.

"11వ తేదీన ఎంఐఎం అభ్యర్థికి ఓటు వేయడం అంటే ముస్లింల రాజకీయ స్వరాన్ని బలపరచడమే" అని ఓటర్లకు ఆయన పిలుపునిచ్చారు.

ఎంఐఎం అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి

ఈ ఎన్నికలు ముస్లిం సమాజ భవిష్యత్తును నిర్ణయించే కీలక ఘట్టమని, అభివృద్ధి, గౌరవం, హక్కుల సాధన కోసం ఎంఐఎం పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పార్టీ శ్రేణులు విజ్ఞప్తి చేశాయి. ూ×వీ×వీ

జగిత్యాల మున్సిపల్ ఎన్నికల అభ్యర్థుల జాబితా -- 2026

4వ వార్డు -- షేక్ వాజిద్ అహ్మద్

17వ వార్డు -- మొహమ్మద్ ఆమర్

30వ వార్డు -- నసీమ్ సుల్తానా (రహీల్)

34వ వార్డు -- డా. అయూబ్ ఖాన్

35వ వార్డు -- నసీమ్ సుల్తానా (అఖీల్)

46వ వార్డు -- షిరీన్ ఫాతిమా (ఫజల్ బేగ్ ముజ్జు)47వ వార్డు -- ఖాజా ఆమర్ ఉద్దీన్ (నోమాన్)ఈ కార్యక్రమంలో ఎంఐఎం సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# 9వ తేదీన సదాశివపేట కు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న...



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 7(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/మున్సిపల్ ఎన్నికలలో భాగంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ 9వ తేదీన సదాశివపేటకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న రానున్నారు,తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ యాదవ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఈనెల 8వ తేదీ ఆదివారం రావాల్సిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నల్లగొండలో నిర్వహిస్తున్న పెద్ద సభ కారణంగా సదాశివపేటకు రాలేకపోయారని తెలిపారు,అయితే ఈనెల 9వ తేదీ సోమవారం రోజున ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సదాశివపేట 16వ వార్డు గొల్లకేరి అంబేద్కర్ చౌక్ నుంచి గొల్లకేరి వరకు ర్యాలీగా వచ్చి,తెలంగాణ రాజ్యాధికార పార్టీ బలపరిచిన 16వ వార్డు అభ్యర్థి గుజ్జారి శంకర్ కోసం ప్రచారం చేస్తారని తెలిపారు,ఈ సందర్భంగా ప్రజలు, ముఖ్యంగా యువత,కత్తెర గుర్తును గుర్తుంచుకుని గుజ్జారి శంకర్ కు తమ అమూల్యమైన ఓటు వేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గుజ్జారి శంకర్,రవి,యూసుఫ్,మహేష్ పాల్గొన్నారు.



# అందర్నీ ఆకట్టుకుంటున్న ఇండిపెండెంట్ అభ్యర్థిని కొమరగిరి సత్యవతి సుమన్

**నాయుడుపేట వార్డు మున్సిపల్ ఎన్నికలలో ముందంజలో సత్యవతి ప్రచారం**

**పలకరింపు లో ఆప్యాయత, అనురాగం తో ముందుకు సాగుతున్న సత్యవతి సుమన్**

**భారీ మెజారిటీ తో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేస్తున్న ఇండిపెండెంట్ అభ్యర్థిని కొమరగిరి సత్యవతి సుమన్**

పాలేరు ప్రతినిధి ఫిబ్రవరి 07 (ప్రజాబలం) పాలేరు నియోజకవర్గ ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని నాయుడుపేట వార్డు నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొమరగిరి సత్యవతి సుమన్ అందర్నీ ఆకట్టుకుంటుంది గత వారం రోజులుగా అనునిత్యం ప్రజల్లో ఉంటూ తన ఆప్యాయత అనురాగాలతో పలకరిస్తున్న తీరు ఓటర్లను విశేషంగా ఆకట్టుకుంటుంది. అమ్మమ్మ నానమ్మ అక్క చెల్లి అంటూ ఓటర్లను పలకరిస్తున్న తీరు తమ కుటుంబ సభ్యులు పలకరిస్తున్నట్టుగా ఓటర్లు భావిస్తున్నారు. చిరునవ్వుతో సత్యవతి పలకరింపు స్థానిక ఓటర్లను ఆకట్టుకుంటూ తమ ఆడపడుచు గా ఆదరిస్తున్నారు ఇండిపెండెంట్ అభ్యర్థి సత్యవతి కి స్వచ్ఛందంగా మహిళలు ముందుకు వచ్చి మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్నారు నాయుడుపేట ప్రాంతాలలో దళిత బడుగు బలహీన మైనార్టీ ప్రజలు సత్యవతి కు అండగా ఉంటామని స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు అభ్యర్థికి తమ మద్దతు ఇచ్చి తమ కాలనీలలోని సమస్యలను పరిష్కరించుకుంటామని ఓటర్లు పేర్కొంటున్నారు. దీంతో ఇండిపెండెంట్ కు స్థానిక నాయకులు ఐక్యతతో అభ్యర్థి గెలుపు కోసం మరింత ఉత్సాహంతో ముందుకు సాగుతున్నారు భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు



# అందర్నీ ఆకట్టుకుంటున్నకాంగ్రెస్ అభ్యర్థి అనిత

**సత్యనారాయణపురం వార్డు మున్సిపల్ ఎన్నికలలో ముందంజలో అనిత ప్రచారం**

**పలకరింపు లో ఆప్యాయత, అనురాగం తో ముందుకు సాగుతున్న అనిత**

**భారీ మెజారిటీ సాధిస్తామని ధీమా వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి అనిత**



పాలేరు ప్రతినిధి ఫిబ్రవరి 07 (ప్రజాబలం) పాలేరు నియోజకవర్గ ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోనిసత్యనారాయణపురం వార్డు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పోకబత్తిన అనిత అందర్నీ ఆకట్టుకుంటుంది. గత వారం రోజులుగా అనునిత్యం ప్రజల్లో ఉంటూ తన ఆప్యాయత అనురాగాలతో పలకరిస్తున్న తీరు ఓటర్లను విశేషంగా ఆకట్టుకుంటుంది. అమ్మమ్మ నానమ్మ అక్క చెల్లి అంటూ ఓటర్లను పలకరిస్తున్న తీరు తమ కుటుంబ సభ్యులు పలకరిస్తున్నట్టుగా ఓటర్లు భావిస్తున్నారు. చిరునవ్వుతో అనిత పలకరింపు స్థానిక ఓటర్లను ఆకట్టుకుంటూ తమ ఆడపడుచు గా ఆదరిస్తున్నారు. తమ కాలనీకి వచ్చిన కాంగ్రెస్ అభ్యర్థి అనితకు స్వచ్ఛందంగా మహిళలు ముందుకు వచ్చి మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్నారు. ఇందిరమ్మ కాలనీ సత్యనారాయణపురం వంటి ప్రాంతాలలో దళిత బడుగు బలహీన మైనార్టీ ప్రజలు అనిత కు అండగా ఉంటామని స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. సాయి నగర్ వెంచర్ రాఘవేంద్ర నగర్ గాయత్రీ నగర్ వంటి ఉద్యోగస్తుల ప్రాంతాలలో కాంగ్రెస్ అభ్యర్థికి తమ మద్దతు ఇచ్చి తమ కాలనీలలోని సమస్యలను పరిష్కరించుకుంటామని ఓటర్లు పేర్కొంటున్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు ఐక్యతతో అభ్యర్థి గెలుపు కోసం మరింత ఉత్సాహంతో ముందుకు సాగుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అనితను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు.



అభివృద్ధి లక్ష్యంగా......

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఒక బత్తిన అనిత మాట్లాడుతూ సత్యనారాయణపురం వార్డులో అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో వార్డు పరిధిలోని ప్రతి కాలనీలో బస్తీలో రోడ్లన్నింటిని ఆధునికరిస్తామని హామీ ఇచ్చారు. సత్యనారాయణపురం వార్డ్ పరిధిలోని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని, ముస్లిం, క్రిస్టియన్ ,హిందూ దేవాలయాలకు స్థలాలను కేటాయించి వాటి నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తామని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. శాంతి భద్రతలకు ప్రథమ ప్రాధాన్యతనిస్తూ మహిళలకు రక్షణ కల్పిస్తామని అనిత పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు నిండిన స్థానిక ప్రజలకు అందే విధంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా అనిత ఓటర్లకు హామీ ఇచ్చారు

# అందర్నీ ఆకట్టుకుంటున్న కాంగ్రెస్ అభ్యర్థి సోము వెంకటేశ్వర్ రెడ్డి

**22వార్డు మున్సిపల్ ఎన్నికలలో ముందంజలో వెంకటేశ్వర్ రెడ్డి ప్రచారం**

**పలకరింపు లో ఆప్యాయత, అనురాగం తో ముందుకు సాగుతున్న వెంకటేశ్వర్ రెడ్డి**

**భారీ మెజారిటీ సాధిస్తామని ధీమా వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి**



ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 7 (ప్రజాబలం)పాలేరు నియోజకవర్గ ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సోము వెంకటేశ్వర రెడ్డి అందర్నీ అకట్టుకుంటూ ముందుకు సాగుతున్నారు గత వారం రోజులుగా అనునిత్యం ప్రజల్లో ఉంటూ తన ఆప్యాయత అనురాగాలతో పలకరిస్తున్న తీరు ఓటర్లను విశేషంగా ఆకట్టుకుంటుంది. అమ్మమ్మ నానమ్మ అక్క చెల్లి అంటూ ఓటర్లను పలకరిస్తున్న తీరు తమ కుటుంబ సభ్యులు పలకరిస్తున్నట్టుగా ఓటర్లు భావిస్తున్నారు చిరునవ్వుతో వెంకటేశ్వర్ రెడ్డి పలకరింపు స్థానిక ఓటర్లను ఆకట్టుకుంటూ తమ మనిషిగా ఆదరిస్తున్నారు తమ కాలనీకి వచ్చిన కాంగ్రెస్ అభ్యర్థి వెంకటేశ్వర్ రెడ్డి కు స్వచ్ఛందంగా మహిళలు ముందుకు వచ్చి మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్నారు సాయి గణేష్ నగర్ సప్తగిరి నగర్ టీఎన్జీవో కాలనీ వంటి ప్రాంతాలలో దళిత బడుగు బలహీన మైనార్టీ ప్రజలు వెంకటేశ్వర్ రెడ్డి కి కు అండగా ఉంటామని స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు సాయి గణేష్ నగర్ సప్తగిరి కాలనీ టీఎన్జీవో కాలనీ వంటి ఉద్యోగస్తుల ప్రాంతాలలో కాంగ్రెస్ అభ్యర్థికి తమ మద్దతు ఇచ్చి తమ కాలనీలలోని సమస్యలను పరిష్కరించుకుంటామని ఓటర్లు పేర్కొంటున్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు ఐక్యతతో అభ్యర్థి గెలుపు కోసం మరింత ఉత్సాహంతో ముందుకు సాగుతున్నారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెంకటేశ్వర్ రెడ్డి ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు

అభివృద్ధి లక్ష్యంగా.....

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సోము వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ 22 వార్డులో అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో వార్డు పరిధిలోని ప్రతి కాలనీలో రోడ్లన్నింటిని ఆధునికరిస్తామని హామీ ఇచ్చారు 22 వార్డ్ పరిధిలోని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని, ముస్లిం, క్రిస్టియన్ ,హిందూ దేవాలయాలకు స్థలాలను కేటాయించి వాటి నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. శాంతి భద్రతలకు ప్రథమ ప్రాధాన్యతనిస్తూ మహిళలకు రక్షణ కల్పిస్తామని వెంకటేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు నిండిన స్థానిక ప్రజలకు అందే విధంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా వెంకటేశ్వర్ రెడ్డి ఓటర్లకు హామీ ఇచ్చారు

# 14వ వార్డులో బిజెపి ప్రచారం...





సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 7(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:సదాశివపేట/ మున్సిపల్ లోని 14వ వార్డు ప్రజలు తనను ఆశీర్వదించి ఓటు వేయాలని వార్డును మరింత అభివృద్ధి చేస్తానని వార్డు బిజెపి పార్టీ అభ్యర్థి ఉల్లిగడ్డల ఉమారాణి తెలిపారు, కమలం పువ్వు గుర్తుకు ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే చిత్తశుద్ధితో వార్డు సమస్యలు తీర్చి అభివృద్ధికి చేయటానికి కృషి చేస్తానని తెలిపారు, ఈ కార్యక్రమంలో బీజేపీ ఇంచార్జ్ ముత్తి రెడ్డి కొవ్వూరు సంగన్న, తోట మల్లన్న , నరసింహ గౌడ్, శివ, ఉల్లిగడ్డల నాగన్న ,విష్ణువర్ధన్ రెడ్డి ,జనార్దన్ రెడ్డి,మనోజ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధాపురం కాలని ప్రజలంటే జగ్గారెడ్డికి ప్రాణం...

# 6వ వార్డులో ప్రచారంలో పాల్గొన్న నిర్మల జగ్గారెడ్డి



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 7(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:సదాశివపేట/మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా సదాశివపేట పట్టణంలోని సిద్ధాపురం కాలని 6వ వార్డు నందు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మహమ్మద్ షాహిన్ ఫాతిమా తరపున టిజిఐఐసీ చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి ప్రచారం నిర్వహించారు,అనంతరం వారు మాట్లాడుతూ సిద్ధాపురం కాలని జగ్గారెడ్డి ద్వారానే అభివృద్ధి జరిగింది,6వ వార్డులో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని,ప్రభుత్వం ద్వారా వచ్చిన పథకాలను కూడా ప్రజలకు అందినాయి,సిద్ధాపురం కాలని ప్రజలంటే జగ్గారెడ్డికి ప్రాణం,సిద్ధాపురం కాలని నా చుట్టాలు అని చాలా సార్లు నాతో అంటారని,6వ వార్డులో కాంగ్రెస్ పార్టీ గెలవకపోతే జగ్గారెడ్డి మొహం మీకు చూపించాడు, జగ్గారెడ్డి కి మీరే అతి దగ్గర వాళ్ళు ఆయన నిర్ణయం మేరకు షాహిన్ ఫాతిమా చోటును అభ్యర్థిగా నిలబెట్టడం జరిగింది, ఇన్ని రోజులు ఎల్లవేళల మీకు అందుబాటులో రవి ఉన్నాడు ఇప్పుడు కూడా అన్నింటికి రవి ముందు ఉండి మీ సమస్యలు తీరుస్తాడు మళ్ళీ మన కాంగ్రెస్ అభ్యర్థిని వారిని గెలిపించుకుంటే 6వ వార్డును మరింత అభివృద్ధి చేస్తారని వారి తరపున నేను హామీ ఇస్తున్నాను, ప్రతి పేదవాడికి ప్రభుత్వం అండగా ఉంటుంది,ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలం ఇచ్చి ఇందిరమ్మ పథకం కింద 5 లక్షలు కూడా ఇస్తాం,పేద ప్రజలకు అండ కాంగ్రెస్ జెండానే ప్రస్తుతం మన రేవంతన్న ప్రభుత్వం అందుబాటులో ఉందని ప్రజలందరూ ఇట్టి విషయాన్ని గమనించి అధికార పార్టీకి మీ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ అభ్యర్థి పులిమామిడి మమత చేతి గుర్తుకు వేసి వారిని భారీ మెజారిటీతో గెలిపించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తిచేశారు

# కామారెడ్డి పట్టణంలో పౌర సరఫరాల అధికారి తనిఖీలు




**కామారెడ్డి ప్రజాబలం ప్రతినిధి:** శనివారంనాడు సహాయ పౌర సరఫరాల అధికారి (ACSO) మరియు డిప్యూటీ తహసీల్దార్ (సివిల్ సప్లైస్)లతో కూడిన రెండు ప్రత్యేక అమలు బృందాలు కామారెడ్డి పట్టణం మరియు లింగంపేట ప్రాంతాలలోని వివిధ వాణిజ్య సంస్థలపై దాడులు నిర్వహించాయి.
తనిఖీల సమయంలో, పలు వాణిజ్య సంస్థలు గృహ వినియోగానికి కేటాయించిన ఎల్పీజీ సిలిండర్లను అక్రమంగా వాణిజ్య అవసరాల కోసం వినియోగిస్తున్నట్లు గుర్తించబడింది. ఇది పెట్రోలియం ఉత్పత్తులు (సరఫరా మరియు పంపిణీ నియంత్రణ) కంట్రోల్ ఆర్డర్ నిబంధనలకు, అలాగే అత్యవసర వస్తువుల చట్టం, 1955 లోని సెక్షన్ 6ూా కు విరుద్ధం.
దీని నేపథ్యంలో 24 కేసులు నమోదు చేయబడగా, 49 గృహ ఎల్పీజీ సిలిండర్లు స్వాధీనం చేసుకోవడం జరిగింది.




గృహ ఎల్పీజీ సిలిండర్ల అక్రమ వినియోగం వల్ల ప్రభుత్వానికి ఆదాయ నష్టం కలగడమే కాకుండా ప్రజా భద్రతకు కూడా తీవ్రమైన ముప్పు ఏర్పడుతుంది. ఇటువంటి ఉల్లంఘనలపై కఠిన చర్యలు కొనసాగించబడతాయి మరియు జిల్లాలో అవసర వస్తువుల అక్రమ మళ్లింపును అరికట్టేందుకు అమలు చర్యలను మరింత కఠినతరం చేయడం జరుగుతుంది.

# యథాతథంగా ప్రజావాణి కలెక్టరేట్ లోని రూమ్ నెంబర్ 25 లో అదనపు కలెక్టర్ విక్టర్

**కామారెడ్డి ప్రజాబలం ప్రతినిధి:** మున్సిపల్ ఎన్నికల నేపథ్యం ఉన్నప్పటికీ, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం యథాతథంగా కొనసాగుతుందని అదనపు కలెక్టర్ విక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో అధికారులు ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నప్పటికీ, ప్రజల సమస్యలు, ఫిర్యాదుల స్వీకరణకు ఎలాంటి ఆటంకం లేకుండా ప్రజావాణి కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు స్పష్టం చేశారు.
ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులకు సంబంధించిన దరఖాస్తులను కలెక్టరేట్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (IDOC) లో ఉన్న రూమ్ నెంబర్--25లో యథావిధిగా సమర్పించవచ్చని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## పోలింగ్ నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించాలి:మైక్రో అబ్జర్వర్ల శిక్షణ తరగతుల్లో సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్, అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్




**కామారెడ్డి ప్రజాబలం ప్రతినిధి:** ఎన్నికలలో కీలకమైన ఓటింగ్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశాన్ని మైక్రో అబ్జర్వర్లు నిశితంగా పరిశీలించాలని సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ అన్నారు. ఎన్నికల సంఘం నిబంధనలు తు.చ తప్పకుండా అమలయ్యేలా, ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికల ప్రక్రియ జరిగేలా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని ఆయన తెలిపారు.
జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో పోలింగ్ తీరుతెన్నులను సూక్ష్మ స్థాయిలో పరిశీలించేందుకు నియమించబడిన మైక్రో అబ్జర్వర్లకు శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో మధ్యాహ్నం శిక్షణ తరగతులు నిర్వహించారు.
ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ, మైక్రో అబ్జర్వర్ల కు ఆయా ప్రాంతాల పోలింగ్ కేంద్రాలలో పరిశీలన బాధ్యతలు కేటాయించడం జరుగుతుందన్నారు. పోలింగ్‌కు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన ఏర్పర్చుకుంటేనే పోలింగ్ నిర్వహణను సమర్థవంతంగా పర్యవేక్షించగలుగుతారని తెలిపారు.
ముఖ్యంగా పోలింగ్‌కు ముందు రోజు డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌కు చేరుకుని పోలింగ్ సిబ్బందికి అందించే సామాగ్రి సక్రమంగా చేరుకుందా లేదా పరిశీలించాలని, పోలింగ్ సిబ్బందితో కలిసి పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని నిబంధనలకు అనుగుణంగా మాక్ పోలింగ్ నిర్వహించారా లేదా అన్నది



పరిశీలించాలని, మాక్ పోలింగ్ అనంతరం చేపట్టే పోలింగ్ ప్రక్రియలు పూర్తిగా పారదర్శకంగా, ఎన్నికల నిబంధనల మేరకు జరుగుతున్నాయా లేదా అన్నది నిశితంగా గమనించాలని తెలిపారు. గమనించిన అంశాలను తక్షణమే జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.
పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాల పై ఆరా తీయాలని, పోలింగ్ కేంద్రాలలో ప్రిసైడింగ్ అధికారి, సహాయ ప్రిసైడింగ్ అధికారి , ఇతర పోలింగ్ సిబ్బంది విధులను గమనించాలని తెలిపారు.
పోలింగ్ ప్రారంభమైనప్పటి నుండి పూర్తయ్యేంత వరకు అన్ని అంశాలను గమనిస్తూ, ఎప్పటికప్పుడు వాటిని జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని, ఓటింగ్ గోప్యతను కాపాడే విధంగా మైక్రో అబ్జర్వర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో మరింత ప్రత్యేక దృష్టి సారించాలని,
పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అందించిన శిక్షణ తరగతుల్లో సూచించిన అంశాలను సమగ్రంగా అవగాహన చేసుకుని సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని మైక్రో అబ్జర్వర్లకు సూచించారు.
మాస్టర్ ట్రైనర్ తడ్వాయి శ్రీనివాస్ పోలింగ్ ప్రక్రియ, మైక్రో ఆబ్జర్వర్ల విధులు--బాధ్యతలు, ప్రిసైడింగ్ అధికారులతో సమన్వయం, నివేదికల ప్రాధాన్యత తదితర అంశాలపై విస్తృత అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి రాజు, లీడ్ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్, తదితర అధికారులు పాల్గొన్నారు.

## అక్రిడిటేషన్ కార్డుల జారీ కొరకు దరఖాస్తుల స్వీకరణ జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** జిల్లాస్థాయి అక్రిడిటేషన్ కార్డుల జారీ కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో అక్రిడిటేషన్ మాడ్యూల్‌తో కూడిన వెబ్‌సైట్‌ను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. 2026--28 సంవత్సరాలకు గాను అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించబడుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల గడువు ఈ నెల 28వ తేదీతో ముగియనుందని, అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు నూతన అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయబడతాయని పేర్కొన్నారు.
మీడియా యాజమాన్యాలు తమ ప్రతినిధుల పేర్లను జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయానికి పంపించాలని సూచించారు. ఆ జాబితాలో ఉన్న అభ్యర్థులు https://ipr.telangana.gov.in వెబ్‌సైట్ ద్వారా ఈ నెల 9వ తేదీ నుండి ఆన్‌లైన్ దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు.

## మండల స్థాయిలోనే ప్రజా సమస్యల పరిష్కారం -- ప్రతి సోమవారం 'మండల ప్రజావాణి' జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** జిల్లా ప్రజలకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మండల స్థాయిలోనే మండల ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇక నుండి ప్రతి సోమవారం మండల ప్రజావాణి కార్యక్రమం సంబంధిత ఎం.పి.డి.ఓ కార్యాలయాల్లో నిర్వహించబడుతుందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు తమ ఫిర్యాదుల కోసం జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా, తమ మండల కేంద్రంలోని ఎం.పి.డి.ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమాచార సహాయక కేంద్రం (ఐఎఫ్సి) లోనే ఫిర్యాదులను సులభంగా డిజిటల్ విధానంలో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఫిర్యాదు నమోదు అనంతరం రసీదు పొందడంతో పాటు సంబంధిత అధికారిని వ్యక్తిగతంగా కలిసి తమ సమస్యను వివరించే అవకాశం ఉంటుందని చెప్పారు. నమోదైన ప్రతి ఫిర్యాదుపై సంబంధిత అధికారి 30 రోజుల్లోగా చర్య తీసుకున్న నివేదిక (ూూ=) సమర్పించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. మండల కార్యాలయానికి వెళ్లలేని వారు ఇంటి నుండే ఆన్‌లైన్ ద్వారా తమ ఫిర్యాదులను నమోదు చేసుకునే సదుపాయం కూడా కల్పించబడిందన్నారు. ఇందుకోసం https://prajavani.cgg.gov.in/ వెబ్‌సైట్‌లో ఘాఃఱశ్రీఖఝిఱ ాఱశ్రీశ లింక్ ద్వారా ఫిర్యాదులు నమోదు చేయవచ్చని, అదే లింక్ ద్వారా ఫిర్యాదు స్థితి, అధికారుల జవాబులను కూడా పరిశీలించవచ్చని పేర్కొన్నారు. ఈ ఫిర్యాదు కేంద్రంలో పెన్షన్లు, ఉపాధి హామీ, రేషన్ కార్డులు, రైతు బీమా, భూ సమస్యలు, తాగునీటి సమస్యలు తదితర ప్రజా సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించబడతాయని తెలిపారు.
కావున జిల్లా ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# ఆదిలాబాద్‌లో ఘనంగా 'ప్రేరణ' ఉత్సవం

## విద్యార్థుల్లో జాతీయ సమగ్రత పెంపొందించడమే లక్ష్యం: జిల్లా కలెక్టర్ రాజర్షి షా




**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** విద్యార్థుల్లో జాతీయ సమగ్రతను పెంపొందించడమే లక్ష్యంగా 'ప్రేరణ' ఉత్సవం నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. శనివారం స్థానిక కేంద్రీయ విద్యాలయం ఆవరణలో నిర్వహించిన జిల్లా స్థాయి 'ప్రేరణ ఉత్సవ్' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసి, వారిని ఉన్నత లక్ష్యాల దిశగా ప్రోత్సహించేందుకు 'ప్రేరణ' ఉత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇటీవల బోథ్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో బాలికల కోసం మూడు రోజుల పాటు జిల్లా స్థాయి క్రీడా, సాంస్కృతిక పోటీలను 'ప్రేరణ' పేరుతో విజయవంతంగా నిర్వహించినట్లు గుర్తుచేశారు.
జిల్లా వ్యాప్తంగా దాదాపు 40 పాఠశాలల నుంచి ఎంపికైన విద్యార్థులు ఈ ఉత్సవంలో పాల్గొన్నారని తెలిపారు. వ్యాసరచన, వక్తృత్వం, పాటలు, నాటికలు, డ్రాయింగ్, పెయింటింగ్ వంటి విభాగాల్లో పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. ముఖ్యంగా భారతదేశ దార్శనికత వికసిత్ భారత్--2047, నేను ప్రేరణకు ఎందుకు ఎంపిక కావాలి?' అనే అంశాలపై విద్యార్థులు తమ ప్రతిభను చాటారని వివరించారు.
పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఒక బాలుడు, ఒక బాలికను ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేసి గుజరాత్‌లోని వాద్ నగర్ పంపనున్నట్లు తెలిపారు. అక్కడ గుజరాత్ సంస్కృతిని తెలుసుకోవడంతో పాటు తెలంగాణ, ఆదిలాబాద్ గొప్పతనాన్ని ఇతర రాష్ట్రాల విద్యార్థులతో పంచుకునే అవకాశం లభిస్తుందని చెప్పారు. అలాగే గౌరవ ప్రధానమంత్రితో లేఖల ద్వారా సంభాషించే అరుదైన అవకాశం కూడా ఉంటుందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ అశోక్, జిల్లా సైన్స్ అధికారి భాస్కర్, క్వాలిటీ కోఆర్డినేటర్ అజయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రిడిటేషన్ కార్డుల జారీ కొరకు దరఖాస్తుల స్వీకరణ జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, కలెక్టర్ అభిలాష అభినవ్



**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** జిల్లాస్థాయి అక్రిడిటేషన్ కార్డుల జారీ కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో అక్రిడిటేషన్ మాడ్యూల్‌తో కూడిన వెబ్‌సైట్‌ను ప్రారంభించినట్లు ఆమె తెలిపారు.
2026--28 సంవత్సరాలకు గాను అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించబడుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల గడువు ఈ నెల 28వ తేదీతో ముగియనుందని, అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు నూతన అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయబడతాయని పేర్కొన్నారు.
మీడియా యాజమాన్యాలు తమ ప్రతినిధుల పేర్లను జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయానికి పంపించాలని సూచించారు. ఆ జాబితాలో ఉన్న అభ్యర్థులు https://ipr.telangana.gov.in వెబ్‌సైట్ ద్వారా ఈ నెల 9వ తేదీ నుండి ఆన్‌లైన్ దరఖాస్తులు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.

## ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలి: -- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



ప్రభుత్వ మాతా, శిశు ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.
శనివారం పట్టణంలోని మాతా, శిశు ఆసుపత్రిని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.
ఈ సందర్భంగా ఇన్‌పేషంట్, ఔట్‌పేషంట్ వార్డులు, ఆపరేషన్ థియేటర్, రక్తపరీక్షల గది, స్కానింగ్ కేంద్రం, టీకాల గది, చిన్నారులకు పాలిచ్చే గది, మందుల గది, మరుగుదొడ్లు తదితర విభాగాలను పరిశీలించారు. పలు రిజిస్టర్లను తనిఖీ చేసి, అన్ని విభాగాల్లో రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అవసరమైన టీకాలు, మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చిన్నపిల్లల వైద్య విభాగాన్ని పరిశీలించి, నవజాత శిశువులకు మెరుగైన వైద్యం అందించాలని పేర్కొన్నారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడంతో పాటు త్రాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు.
చికిత్సల కోసం వచ్చిన మహిళలతో మాట్లాడిన కలెక్టర్, ఆసుపత్రి లో అందుతున్న వైద్య సేవలపై వాకబు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని సౌకర్యాలతో మెరుగైన వైద్యం అందుతుందని భరోసా కల్పించారు. పార్కింగ్ సమస్యలు లేకుండా చూడాలని, భద్రతా బందోబస్తు పటిష్టంగా నిర్వహించాలని సూచించారు. గర్భిణులు, బాలింతలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
ఈ తనిఖీలో ఆర్ఎంవో రమేష్, విభాగాధిపతి సరోజ, ప్రోగ్రాం ఆఫీసర్ సౌమ్య, డిప్యూటీ నర్సింగ్ సూపరింటెండెంట్ ధనలక్ష్మి, తహసిల్దార్ రాజు, వైద్యులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షల మేరకు అభివృద్ధి.. సంక్షేమం

**రైతన్నకు భరోసా.. పేదవాడికి భద్రత..**
**యువతకు ఉపాధి.. మహిళలకు గౌరవం..**
**విద్య, వైద్యానికి ప్రాధాన్యం..**
**-మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు**











**ప్రజాబలం ప్రతినిధి స్టేట్ బ్యూరో** రెండేళ్ల క్రితం ఏర్పడిన ప్రజాప్రభుత్వం ప్రజల ఆకాంక్షల మేరకు పని చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, ఐ అండ్ పీఆర్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. నేడు మహబూబాబాద్ జిల్లాలోని తొర్రూర్ మున్సిపాలిటీ 16 వార్డులు, వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట మున్సిపాలిటీలోని 12 వార్డులు, జనగామ జిల్లాలోని స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీలోని 18 వార్డులు, జనగాం మున్సిపాలిటీలోని 30 వార్డుల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులకు మద్ధతుగా ఎన్నికల ప్రచారాన్ని మంత్రి నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షల మేరకు పాలన సాగిస్తున్న ప్రజాప్రభుత్వం రైతన్నకు భరోసానిస్తోందన్నారు. పేదవాడి భద్రతకు పెద్దపీట వేస్తోందన్నారు. యువతకు ఉపాధి కల్పిస్తోందన్నారు. మహిళల గౌరవాన్ని కాపాడుతోందన్నారు. విద్య, వైద్యానికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం బలమైన పునాదులను వేస్తోందన్నారు. అనేక ఇతర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజాప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు

**గెలిపించి దీవించండి.. ఆ బాధ్యత నాదే**

ఘనపూర్ మున్సిపాలిటీలోని 18 వార్డులు, జనగాం మున్సిపాలిటీలోని 30 వార్డులు ఉన్నాయన్నారు. అన్ని వార్డుల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థులతో పాటు మిత్ర పక్షాలైన సీపీఐ, సీపీఎం అభ్యర్థులు పోటీ చేస్తున్నారన్నారు. వారిని భారీ మెజారిటీతో గెలిపించి ఇందిరమ్మ ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు. ఎన్నికల తరువాత సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ఇన్చార్జి మంత్రిగా ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం అదనంగా మరో రూ.50 కోట్లు మంజూరు చేయించే బాధ్యత తీసుకుంటానన్నారు. ఇప్పటికే మొదటి విడతలో ఘనపూర్ మున్సిపాలిటీకి 300, జనగాంలో 600ల ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వడం జరిగిందన్నారు. ఏప్రిల్ లో జనగాంకు అదనంగా మరో 1000 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయించే బాధ్యత తనదేనని ప్రకటించారు.

**దొంగ ఓట్లతో గెలిచారనేది వాస్తవం**

జనగాంలో బీఆర్ఎస్ నేత దొంగ ఓట్లతో గెలిచారనే ఆరోపణల్లో వాస్తవం ఉందన్నారు. కాంగ్రెస్ నాయకులు ప్రతాప్ రెడ్డి ఎమ్మెల్యే కాలేకపోయినా ప్రజాసేవలో, నియోజకవర్గం అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. అభివృద్ధి పనుల కోసం ముఖ్యమంత్రి, మంత్రుల వద్దకు నిరంతరం వస్తుంటారన్నారు. ఇప్పటికే రూ.30కోట్ల నిధులతో జనగాం పట్టణాభివృద్ధి చేపట్టామన్నారు. సీడీఎస్ ఫండ్ కింద రూ.10 కోట్లు మంజూరైతే అందులో రూ.3.50 కోట్లు జనగాం మున్సిపాలిటీకి కేటాయించడం జరిగిందన్నారు.

**సర్వే నెంబర్ 53 సమస్య పరిష్కరిస్తాం**

జనగాం మున్సిపాలిటీలోని సర్వే నెంబర్ 53లో ఉన్న 230 ఎకరాల భూ సమస్యను పరిష్కరిస్తామని మంత్రి హామీనిచ్చారు. ఆరు వార్డుల్లో 1800ల మంది పేదలు ఇండ్లు కట్టుకొని నివసిస్తున్నారన్నారు. రెవెన్యూ శాఖ మంత్రిగా సమస్యను పరిశీలించి సంబంధిత స్థలాలను క్రమబద్ధీకరించే బాధ్యతను తాను తీసుకుంటానని మంత్రి ప్రకటించారు.

**రంగప్ప చెరువును అభివృద్ధి చేస్తాం**

జనగాం పట్టణంలోని బతుకమ్మకుంటను రూ.1.50 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేశామని మంత్రి వెల్లడించారు. రంగప్ప చెరువును అభివృద్ధి చేసే బాధ్యతను కూడా తాను తీసుకుంటానన్నారు. అంతేకాకుండా రోడ్లు, డ్రైన్లు, బ్రిడ్జిలు, లింకు రోడ్లు, ఇండ్లపై ప్రమాదకరంగా వేలాడుతున్న కరెంటు తీగల తరలింపు వంటివి కూడా చేస్తానని భరోసానిచ్చారు. మున్సిపాలిటీల్లో సమగ్ర అభివృద్ధి జరగాలంటే ఇందిరమ్మ పార్టీనే గెలిపించాలన్నారు. అందుకోసం హస్తం గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. తద్వారా ప్రత్యర్థులకు సరైన గుణపాఠం చెప్పాలని మంత్రి ప్రజలను కోరారు. స్టేషన్ ఘనపూర్, జనగాం మున్సిపాలిటీల్లో జరిగిన ఎన్నికల ప్రచారంలో మంత్రితో పాటు ఎంపీలు కడియం కావ్య చామల కిరణ్ కుమార్ రెడ్డి , ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి , పాయం వెంకటేశ్వర్లు , డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి సీనియర్ నాయకులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి , వార్డుల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం అభ్యర్థులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మధిర అంటే నాకు ప్రాణం.
# డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క





నన్ను నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించి,
ఈ రాష్ట్రానికి ఉపముఖ్యమంత్రిగా సేవ చేసే అవకాశం కల్పించిన
మీ రుణం తీర్చుకోవడమే నా ఏకైక లక్ష్యం.
మధిర కీర్తి ప్రతిష్టలను పెంచుతూ,
మరో 50 ఏళ్ల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని
అద్భుతమైన పట్టణాన్ని నిర్మించే బాధ్యతను
నేను తీసుకుంటున్నాను అని భట్టివిక్రమార్క అన్నారు.
హైదరాబాద్, అమెరికా తరహాలో
మధిరలో అత్యున్నత వైద్య రక్షణ సదుపాయాలు కల్పిస్తాం.
రెప్పపాటు కూడా కరెంటు పోకుండా
అండర్ గ్రౌండ్ విద్యుత్ వ్యవస్థను,
స్వచ్ఛమైన నగరం కోసం
అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను వేగవంతం చేస్తున్నాం.
పట్టణ విస్తరణకు కీలకమైన
ఔటర్ రింగ్ రోడ్డు పనుల కోసం
ఇప్పటికే నిధులు జమ చేశాం.
వర్షపు నీరు, మురుగు నీటి తరలింపునకు
ప్రత్యేక మార్గాలు నిర్మిస్తూనే,
వరద ముంపు నుంచి శాశ్వత పరిష్కారం కోసం
రిటైనింగ్ వాల్ మరియు బ్రిడ్జిల నిర్మాణం చేపడుతున్నాం.
మన బిడ్డలు పోటీ పరీక్షలకు
మధిరలోనే సిద్ధమయ్యేలా
అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నాం.
మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు
ప్రత్యేక శిక్షణ, లోన్లు
మరియు ఇండస్ట్రియల్ పార్కులో స్థలాలు కేటాయిస్తాం.
ఇల్లు లేని పేదలకు
ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం.
డంపింగ్ యార్డ్ తొలగించి
వైరా నది పరివాహక ప్రాంతాన్ని
పార్కులు, వాకింగ్ ట్రాక్‌లతో
సుందరంగా తీర్చిదిద్దుతాం.
ఈ అభివృద్ధి పనుల్లో
వీసమెత్తు అవినీతి జరగకుండా
నేనే స్వయంగా నాణ్యతను పర్యవేక్షిస్తాను.
అభివృద్ధి అంటే మధిర అన్నట్టుగా
రాష్ట్రానికే రోల్ మోడల్‌గా నిలుపుతాను.
ఈ మహాయజ్ఞంలో తోడుగా నిలిచేందుకు
మున్సిపల్ ఎన్నికల్లో
కాంగ్రెస్ కూటమి అభ్యర్థులను
భారీ మెజారిటీతో గెలిపించండి.
మధిరను అభివృద్ధి చేసే బాధ్యత నాది.

# ఈ బుడ్డోడు.. ఫ్యూచర్ భారత్

పాట్నా,ఫిబ్రవరి 8, (న్యూస్ పల్స్) భారతీయులు ఎవరినైనా ప్రేమిస్తే గుండెల్లో స్థానం ఇస్తారు. ఆ ప్రేమ పెరిగిపోతే గుడి కూడా కట్టేస్తారు. ఇప్పుడు యువభారత్లో సంచలన ఆటగాడు వైభవ్ సూర్య వంశీ కి అభిమానులు కచ్చితంగా గుడి కడతారు. ఇందులో ఏమాత్రం అనుమానం లేదు..ఐపీఎల్ లో ఆడుతున్నప్పుడు రాజస్థాన్ జట్టు తరుపున సెంచరీ చేశాడు వైభవ్ సూర్య వంశీ. కేవలం 14 సంవత్సరాలు దాటని వయసులో అతడు ఆ ఘనత అందుకున్నాడు. ప్రపంచ స్థాయి మేటి బౌలర్లను ఓడించి సత్తా చూపించాడు. తద్వారా తను ఎంత ప్రమాదకరమైన ఆటగాడినో నిరూపించాడు.వైభవ్ సూర్య వంశి. అతడికి ఇంకా నూనూగు మీసాలు కూడా రాలేదు. తన తోటి పిల్లలు పాఠశాలల్లో పుస్తకాలతో కుస్తీ పడుతుంటే.. ఇతడేమో బ్యాట్ చేత పట్టుకొని ఆడుతున్నాడు. పాఠశాలలకు బదులుగా నెట్స్ లో తీవ్రంగా సాధన చేస్తున్నాడు. టోర్నీల పేరుతో దేశ విదేశాలు తిరుగుతున్నాడు. అతడు ఇప్పుడు ఏకంగా భారత జట్టుకు భవిష్యత్తు ఆశాకిరణం మాదిరిగా కనిపిస్తున్నాడు.ఇంగ్లాండ్ జట్టుతో జరిగిన అండర్ 19 వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ లో వైభవ్ సూర్య వంశీ 175 పరుగులు చేశాడు. టీం ఇండియాను విజేతగా నిలిపాడు. అయితే ఇంతటితోనే వైభవ్ సూర్య వంశీ ఆగిపోలేదు. అనేక రికార్డులను బద్దలు కొట్టాడు. ముఖ్యంగా పాకిస్తాన్ క్రికెటర్ బాబర్ ఆజామ్ సాధించిన ఘనతను జస్ట్ పక్కన పెట్టాడు. విధ్వంసానికి పరాకాష్టగా బ్యాటింగ్ చేసి సరికొత్త చరిత్ర సృష్టించాడు.వైభవ్ సూర్య వంశీ 175 పరుగులు చేయడం ద్వారా అనేక రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు. అండర్ 19 వరల్డ్ కప్ ప్లే ఆఫ్ లో తొలిసారి 150+ పరుగులు చేసిన ఆటగాడిగా వైభవ్ సూర్య వంశీ నిలిచాడు. 2014లో దుబాయ్ లో జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ లో ఆస్ట్రేలియాపై వెస్టిండీస్ ఆటగాడు నికోలస్ పూరన్ 143 పరుగులు చేశాడు. 2012లో జరిగిన ఫైనల్ మ్యాచ్లో ఆస్ట్రేలియా పై భారత ఆటగాడు ఉన్ముక్త్ 111× పరుగులు చేశాడు.2002 లో ఇంగ్లాండ్ జట్టుపై అంబటి రాయుడు 177× పరుగుల తర్వాత యూత్ వన్డేలో వైభవ్ సూర్య వంశీ చేసిన 175 పరుగులు.. సెకండ్ హైయెస్ట్ స్కోర్ గా కొనసాగుతున్నాయి. గత ఏడాది డిసెంబర్లో దుబాయ్ లోని యూఏఈ జట్టుపై సూర్యవంశీ 171 పరుగులు చేశాడు. తద్వారా ఈ జాబితాలో రెండు, మూడు స్థానాలలో అతడు కొనసాగుతున్నాడు..వైభవ్ సూర్య వంశీ వయసు ప్రస్తుతం 14 సంవత్సరాల 316 రోజులు. అండర్ ప్రపంచ కప్ లో ఫైనల్ మ్యాచ్లో సెంచరీ చేసిన అతి తక్కువ వయసున్న ఆటగాడు గతంలో ఈ రికార్డు పాకిస్తాన్ ఆటగాడు బాబర్ అజామ్ పేరు మీద ఉండేది. 2010లో వెస్టిండీస్ జట్టుపై 15 సంవత్సరాల 92 రోజుల్లో అతడి సెంచరీ చేశాడు. సూర్య వంశీ (4), నజ్ముల్(1) మాత్రమే 15 సంవత్సరాలు నిండకముందు యూత్ వన్డేలలో సెంచరీలు సాధించారు.గత ఏడాది డిసెంబర్లో విజయ్ హజారే ట్రోఫీలో అరుణాచల్ ప్రదేశ్ జట్టుపై జరిగిన మ్యాచ్లో వైభవ్ సూర్య వంశీ 14 సంవత్సరాల 272 రోజుల వయసులో సెంచరీ చేశాడు.వైభవ్ సూర్య వంశీ 55 బంతుల్లో సెంచరీ చేశాడు. అయితే ఇతర కంటే ముందు విల్ మలాజ్ జుక్ అనే ఆస్ట్రేలియా క్రీడాకారుడు ఈ ఏడాది జరిగిన మ్యాచ్లో జపాన్ మీద 51 బంతుల్లో హాఫ్ సెంచరీ చేశాడు. పాకిస్తాన్ ఆటగాడు కాసిం అక్రమ్ శ్రీలంక మీద 63 బంతుల్లో సెంచరీ చేశాడు. బెన్ మేయెస్ అనే ఇంగ్లాండ్ ఆటగాడు స్కాట్లాండ్ మీద ప్రస్తుత అండర్ 19 వరల్డ్ కప్ లో 65 బంతుల్లో సెంచరీ చేశాడు. భారతదేశానికి చెందిన రాజ్ బవా అనే ఆటగాడు 2022లో ఉగాండా జట్టుపై 69 బంతుల్లో సెంచరీ చేశాడు.

# జగిత్యాల కాంగ్రెస్ లో ముసలం

కరీంనగర్ ఫిబ్రవరి 8, జగిత్యాల కాంగ్రెస్‌లో ముదిరిన ముసలం ఇప్పుడు తెలంగామ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. దశాబ్దాలుగా పార్టీ జెండాను మోసిన సీనియర్ నేత జీవన్ రెడ్డి ఆవేదన, ప్రస్తుత రాజకీయ సమీకరణాలు కాంగ్రెస్ అధిష్టానానికి కొత్త తలనొప్పులు తెచ్చిపెడుతున్నాయి.తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి జగిత్యాల ఒకప్పుడు కంచుకోట. ఆ కోటను కాపాడుతూ వస్తున్న సీనియర్ నేత టి. జీవన్ రెడ్డి ప్రస్తుత పరిస్థితుల్లో తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. మున్సిపల్ ఎన్నికల వేళ టికెట్ల కేటాయింపులో జరిగిన పరిణామాలు, బీఆర్ఎస్ నుంచి వచ్చిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు ప్రాధాన్యత పెరగడం జీవన్ రెడ్డిని కన్నీటి పర్యంతం చేశాయి.గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున గెలిచిన సంజయ్ కుమార్, ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరినట్లు వార్తలు వచ్చాయి. అయితే, సాంకేతిక కారణాల దృష్ట్యా తాను పార్టీ మారలేదని, కేవలం అభివృద్ధి కోసం ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నానని ఆయన పేర్కొంటున్నారు. ఇటీవల స్పీకర్ కూడా ఆయనపై అనర్హత పిటిషన్‌ను తిరస్కరించడంతో సంజయ్ కుమార్ తన పట్టును మరింత పెంచుకున్నారు.మరోవైపు, కాంగ్రెస్ కష్టకాలంలో ఉన్నప్పుడు జెండా మోసిన తమను కాదని, నిన్నగాక మొన్న వచ్చిన వారికి ప్రాధాన్యత ఇవ్వడంపై జీవన్ రెడ్డి వర్గం భగ్గుమంటోంది. మున్సిపల్ టికెట్ల పంపిణీలో సంజయ్ వర్గానికి 30 సీట్లు, జీవన్ రెడ్డి వర్గానికి కేవలం 20 సీట్లు కేటాయించడమే ఈ మంటలకు ఆజ్యం పోసింది.జీవన్ రెడ్డి తాజాగా చేసిన వ్యాఖ్యలు పార్టీలో పెద్ద దుమారాన్నే రేపుతున్నాయి. గతంలో రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు "పార్టీ మారిన ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టండి" అని పిలుపునిచ్చారని గుర్తు చేస్తూ, ఇప్పుడు తాను మాత్రం "రాళ్లతో కాదు.. ఓటు అనే ఆయుధంతో కొడదాం" అని అనడం విశేషం. ఇది ప్రత్యక్షంగా పార్టీ అధిష్టానంపై ఆయన చేస్తున్న తిరుగుబాటుగా విశ్లేషకులు భావిస్తున్నారు.పార్టీ కోసం దశాబ్దాలుగా శ్రమించిన తన అనుచరులకు అన్యాయం జరిగిందని జీవన్ రెడ్డి భావోద్వేగానికి గురయ్యారు. "జీవితం ముగిసే సమయంలో నాకు ఇంత దుఃఖం తెప్పించారు. నా గొంతు కోయాలంటే ముందు నా కార్యకర్తలను దాటి రావాలి" అని ఆయన చేసిన వ్యాఖ్యలు జగిత్యాల కాంగ్రెస్ శ్రేణుల్లో కల్లోలం రేపుతున్నాయి. తన వర్గానికి చెందిన అభ్యర్థులు స్వతంత్రులుగా బరిలోకి దిగడం, వారికి జీవన్ రెడ్డి మద్దతు తెలపడం పార్టీ అధికారిక అభ్యర్థుల గెలుపుపై ప్రభావం చూపే అవకాశం ఉంది.మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించాలని భావిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, జగిత్యాల సంక్షోభం పెద్ద తలనొప్పిగా మారింది. ఒకవైపు సీనియర్ నేత గౌరవం, మరోవైపు అధికార బలాన్ని పెంచుకునే క్రమంలో చేర్చుకున్న ఎమ్మెల్యేల మధ్య సమన్వయం కుదరకపోవడం పార్టీని ఇబ్బందుల్లో నెట్టేస్తోంది.జగిత్యాల మున్సిపల్ ఎన్నికల ఫలితాలు కేవలం స్థానిక నాయకత్వాన్నే కాదు, రాష్ట్రస్థాయిలో కాంగ్రెస్ అంతర్గత ప్రజాస్వామ్యాన్ని, పార్టీ ఫిరాయింపుల వల్ల కలిగే నష్టాలను కూడా తేటతెల్లం చేయనున్నాయి. జీవన్ రెడ్డి లాంటి సీనియర్ నేతను బుజ్జగించకపోతే, అది రాబోయే రోజుల్లో ఇతర జిల్లాల్లోనూ అసమ్మతి

# పార్టీపై కసరత్తు తీవ్రం చేసిన కవిత



హైదరాబాద్, ఫిబ్రవరి 8, తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకోబోతోంది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కవిత బిఆర్ఎస్ పార్టీపై, రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆమె, బీసీల పట్ల బీఆర్ఎస్ పార్టీకి ఎన్నడూ చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బీసీ సామాజిక వర్గం ఆ పార్టీకి ఓటు వేయాలో వద్దో ఆలోచించుకోవాలని పిలుపునిచ్చారుబీఆర్ఎస్ వైఖరిపై విమర్శలు: ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రచారం అస్సలు కనిపించడం లేదని, ఆ పార్టీ నాయకులు కింది స్థాయిలో అసలు యాక్టివ్‌గా లేరని కవిత ఎద్దేవా చేశారు. "కృష్ణార్జునులు లాంటి పెద్ద నాయకులు రాష్ట్రమంతా ఎందుకు పర్యటించడం లేదు? వారిని గాలికి వదిలేశారా?" అని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పిటిషన్ వేసిన వ్యక్తికి టికెట్ కేటాయించడాన్ని బట్టి చూస్తే, ఆ పార్టీకి బీసీలపై ఉన్న ప్రేమ ఎంతో అర్థమవుతుందని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ చరిత్ర చెరిపేస్తే చెరిగిపోయేది కాదని, కానీ ప్రస్తుత పార్టీ తీరు సరిగ్గా లేదని ఆమె అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా తన భవిష్యత్ రాజకీయ ప్రణాళికను కవిత వెల్లడించారు. తాము ఒక కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేసే ప్రక్రియలో ఉన్నామని, దీనికి సంబంధించి మంచి ముహూర్తం కోసం ఎదురుచూస్తున్నామని తెలిపారు. మరో మూడు నెలల్లో పార్టీ ఏర్పాటు ప్రక్రియ మొత్తం పూర్తవుతుందని ఆమె స్పష్టం చేశారుప్రభుత్వానికి సూచనలు: కేవలం విపక్షాలనే కాకుండా, కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా ఆమె విమర్శలు చేశారు. బీసీలకు ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, సబ్‌ప్లాన్‌కు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఒక వర్గాన్ని లక్ష్యంగా చేసుకోవడం సరికాదని హితవు పలికారు. ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నిస్తానని, తన మాటల్లో నిజాయితీ లేకపోతే ప్రజలే నిలదీస్తారని కవిత పేర్కొన్నారు.

# ఓటర్లపై పవన్ ముద్ర సాధ్యమేనా

హైదరాబాద్, ఫిబ్రవరి 8 తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగడంతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య హోరాహోరీ పోరు సాగుతున్న తరుణంలో, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఎంట్రీతో ఎన్నికల ముఖచిత్రం ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా మంగళగిరి వేదికగా జరిగిన కీలక సమావేశం, బీజేపీ-జనసేన మైత్రి తెలంగాణ గడ్డపై ఏ మేరకు ప్రభావం చూపుతుందనే చర్చకు తెరలేపింది.మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయంలో తెలంగాణ జనసేన ముఖ్య నేతలతో పవన్ కల్యాణ్ సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో పార్టీ ఉపాధ్యక్షుడు బొంగునూరి మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి, ఇంచార్జి శంకర్ గౌడ్ వంటి కీలక నేతలు పాల్గొన్నారు.ఈ భేటీలో పవన్ ప్రధానంగా మూడు అంశాలపై దృష్టి సారించారు. జనసేన పోటీ చేస్తున్న స్థానాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. అలాగే క్షేత్రస్థాయిలో బీజేపీ కార్యకర్తలతో కలిసి పనిచేయాలని నేతలకు సూచించారు. ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉండటం, బీఆర్ఎస్ తన ఉనికిని చాటుకోవడానికి ప్రయత్నిస్తుండటంతో బీజేపీ కొంత ఒత్తిడిలో ఉన్న మాట వాస్తవం. ఈ క్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు.. పవన్ కల్యాణ్‌ను కలిసి మద్దతు కోరడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. పవన్ కేవలం తన పార్టీ అభ్యర్థులకే కాకుండా, బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం కూడా ప్రచారం చేస్తానని ప్రకటించడం కమలం పార్టీకి కొండంత అండగా మారింది.పవన్ కల్యాణ్ ప్రచార నిర్ణయం వ్యూహం దాగిఉందని భావిస్తున్నారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో పవన్ కల్యాణ్‌కు భారీ ఫాలోయింగ్ ఉంది. మున్సిపల్ ఎన్నికలు పట్టణ ఓటర్లతో ముడిపడి ఉన్నందున, ఆయన ప్రచారం యువతను, సినీ అభిమానులను పోలింగ్ బూత్‌ల వైపు నడిపించే అవకాశం ఉంది. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలతో పాటు జనసేన కూడా ప్రభావం చూపితే, ఓట్ల చీలిక ఎవరికి నష్టం చేస్తుందనేది ఆసక్తికరం. గతంలో జనసేన పోటీ చేయని చోట్ల ఓట్లు ఇతర పార్టీలకు మళ్లగా, ఇప్పుడు ఆ ఓట్లు జనసేన-బిజెపి కూటమికి పడే అవకాశం ఉంది. క్షేత్రస్థాయిలో వెనుకబడినట్లు కనిపిస్తున్న బీజేపీ కార్యకర్తలకు పవన్ రాక కొత్త ఉత్సాహాన్ని ఇస్తుంది. కిషన్ రెడ్డి వంటి సీనియర్ నేతల విజ్ఞప్తి మేరకు పవన్ స్పందించడం, భవిష్యత్తులో ఈ రెండు పార్టీల పొత్తు మరింత బలపడుతుందనే సంకేతాలను ఇస్తోంది.ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ఆయన నిర్వహిస్తున్న అధికారిక బాధ్యతలు, కీలక సమీక్షా సమావేశాల వల్ల సమయం కేటాయించడం కుదరలేదని తెలుస్తోంది. ఏపీలో పంచాయతీ రాజ్య గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి కొన్ని అత్యవసర ప్రాజెక్టుల తుది గడువు ఉండటం, అలాగే సనాతన ధర్మ రక్షణకు సంబంధించి ఆయన చేపట్టిన ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాల బిజీ కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ వర్గాల సమాచారం. అలాగే భారీ జనసందోహం వచ్చే అవకాశం ఉండటంతో, భద్రతా ఏర్పాట్లు , ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని స్థానిక యంత్రాంగం నుంచి అనుమతుల విషయంలో కొన్ని సాంకేతిక ఇబ్బందులు తలెత్తినట్లు సమాచారం. రాజకీయ కారణాలు కూడా ఉన్నట్లుగా తెలుస్తోంది. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల తరఫున ప్రచారం చేసేందుకు పవన్ కల్యాణ్ రావడాన్ని కాంగ్రెస్ నేతలు తీవ్రంగా విమర్శించారు. ఏపీలో అధికారంలో ఉండి, తెలంగాణ ప్రయోజనాల విషయంలో స్పష్టత లేని పవన్.. ఇక్కడ ఏ ముఖం ఎట్టుకుని ప్రచారం చేస్తారని వారు ప్రశ్నించారు. గతంలో తెలంగాణను అవమానించారని ఆరోపించారు. ఈ విమర్శలపై జనసేన గట్టిగానే స్పందించింది. పవన్ కల్యాణ్ ఒక జాతీయ భావజాలం ఉన్న నాయకుడని, రెండు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు కోరుకునే వ్యక్తిని విమర్శించడం సరికాదని పార్టీ నేతలు హితవు పలికారు. కేవలం రాజకీయ విద్వేషాలను రెచ్చగొట్టడానికే ప్రతిపక్షాలు ఇలాంటి విమర్శలు చేస్తున్నాయని మండిపడ్డారు. ఇక ఈ విమర్శల వల్లే ప్రచారం ఆగిపోయిందా అన్న చర్చపై రాజకీయ వర్గాల్లో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. విమర్శలు రావడం సహజమే అయినా, అవే ప్రచారం రద్దుకు ప్రధాన కారణం కాదని జనసేన వర్గాలు అంటున్నాయి. ఏపీలో పాలనాపరమైన ఒత్తిడి, భద్రతా కారణాలు, పొత్తులో భాగంగా క్షేత్రస్థాయిలో బీజేపీ-జనసేన క్యాడర్ మధ్య సమన్వయ లోపం వంటి అంశాలే పర్యటన రద్దుకు దారితీసినట్లు తెలుస్తోంది. ప్రత్యర్థుల విమర్శలకు భయపడి వెనక్కి తగ్గే నాయకుడు పవన్ కల్యాణ్ కాదని, కేవలం అనివార్య కారణాల వల్లే ఈ నిర్ణయం తీసుకున్నారని పార్టీ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. మొత్తానికి పవన్ ప్రచారం మాత్రం ఆగిపోయింది.

# మున్సిపల్ ఎన్నికల్లో ట్రయాంగిల్ ఫైట్

కరీంనగర్, ఫిబ్రవరి 8, తెలంగాణ వ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఉత్తర తెలంగాణలోని ఉమ్మడి అదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో రాజకీయం పూర్తిగా కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ గా మారిపోయింది. పార్లమెంట్ ఎన్నికల నాటి నుంచి కొనసాగుతున్న జోరును మున్సిపల్ కేంద్రాల్లోనూ ప్రదర్శించి, పట్టణ ఓటర్లపై పట్టు సాధించాలని బీజేపీ వ్యూహరచన చేస్తోంది. మరోవైపు, అధికార యంత్రాంగం అండతో పాటు గ్యారెంటీల అమలును ప్రచార అస్త్రంగా చేసుకుని కాంగ్రెస్ ఇక్కడ జైత్రయాత్ర కొనసాగించాలని చూస్తోంది. దక్షిణ తెలంగాణలో మాత్రం త్రిముఖ పోటీ కనిపిస్తోంది. దక్షిణ తెలంగాణ ప్రాంతాలైన ఉమ్మడి నల్గొండ,

ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో రాజకీయ వాతావరణం భిన్నంగా ఉంది. ఇక్కడ కాంగ్రెస్‌కు బలమైన క్యాడర్ ఉండగా, బీఆర్ఎస్ తన పట్టును కాపాడుకోవడానికి గట్టిగా పోరాడుతోంది. ఈ ప్రాంతంలో నల్గొండ, కొత్తగూడెం, మహబూబ్‌నగర్ వంటి 3 కార్పొరేషన్లతో పాటు పెద్ద సంఖ్యలో మున్సిపాలిటీలు ఉన్నాయి. ఇక్కడ బీజేపీ కూడా తన ప్రాబల్యాన్ని పెంచుకోవాలని చూస్తుండటంతో పోరు త్రిముఖంగా మారింది. ప్రస్తుత ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్షేత్రస్థాయిలోకి వెళ్తోంది. ప్రభుత్వ పథకాల లబ్ధిదారులే తమకు అండగా నిలుస్తారని భావిస్తున్న హస్తం పార్టీ, దాదాపు అన్ని వార్డుల్లోనూ అభ్యర్థులను నిలబెట్టి బలమైన ఉనికిని చాటుతోంది. అయితే, అధికారాన్ని అడ్డం పెట్టుకుని ప్రత్యర్థులను అణచివేస్తున్నారనే ఆరోపణలను కాంగ్రెస్ ఎదుర్కొంటోంది. ముఖ్యంగా దక్షిణ తెలంగాణలోని తన కంచుకోటలను

కాపాడుకోవాలన్న పట్టుదలతో ఉంది. బీజేపీ కేంద్ర నిధుల వినియోగం, హిందుత్వ ఎజెండా,స్థానిక సమస్యలపై ఛార్జ్‌షీట్ల విడుదల ద్వారా దూకుడుగా ప్రచారం చేస్తోంది. పట్టణ ఓటర్లు తమవైపే ఉన్నారనే ధీమాతో అర్బన్ ఏరియాల్లో కమలం జెండా ఎగురవేయాలని చూస్తోంది. ఇదే సమయంలో, బీఆర్ఎస్ ఈ ఎన్నికలను తమ మనుగడకు అత్యంత కీలకంగా భావిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో చేసిన పట్టణ ప్రగతి పనులను వివరిస్తూ, కేటీఆర్ , హరీష్ రావు నేతృత్వంలో కేడర్‌ను సమాయత్తం చేస్తోంది. త్రిముఖ పోటీ జరుగుతున్న ప్రధాన పోటీ కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యనే దక్షిణ తెలంగాణలో సాగుతోంది. దక్షిణ తెలంగాణ మున్సిపాలిటీల్లో

పార్టీల కంటే అభ్యర్థుల ఎంపిక, రెబెల్స్ ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. టికెట్ దక్కని నాయకులు స్వతంత్రులుగా బరిలోకి దిగడం అన్ని పార్టీలకూ తలనొప్పిగా మారింది. ఓట్లు చీలితే అది ఎవరికి లాభిస్తుందనేది అంచనాలకు అందడం లేదు. ఈ మున్సిపల్ ఎన్నికలు కేవలం స్థానిక సంస్థలకే పరిమితం కాకుండా, రాష్ట్రంలో బలమైన ప్రత్యామ్నాయం ఎవరు అనే ప్రశ్నకు సమాధానం ఇవ్వబోతున్నాయి. ఉత్తర తెలంగాణలో బీజేపీ తన పట్టును నిరూపించుకుంటే, రాష్ట్ర రాజకీయాల్లో కాంగ్రెస్‌కు ప్రధాన ప్రత్యర్థిగా నిలుస్తుంది. లేకపోతే బీఆర్ఎస్ తన స్థానాన్ని కాపాడుకుంటుంది. అందుకే హోరాహోరీగా ప్రయత్నాలు చేస్తోంది.

# జంట నగరాలుగా ఆ రెండు సిటీస్

వరంగల్, ఫిబ్రవరి 8, మున్సిపల్ ఎన్నికలు ఈనెల 11న జరగనున్నాయి. దీంతో రాష్ట్రంలో మెజారిటీ మున్సిపాలిటీలను తన ఖాతాలో వేసుకోవాలని అధికార కాంగ్రెస్ భావిస్తోంది. ఈ క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రచారరంగంలోకి దిగారు. ఫిబ్రవరి 4న మిర్యాల గూడలో ప్రచారం నిర్వహించారు. ఇక ఫిబ్రవరి 5న కరీంనగర్ జిల్లాలో ప్రచారం నిర్వహించారు. చొప్పదండిలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం కీలక ప్రకటన చేశారు. భవిష్యత్ ప్రణాళికలో కరీంనగర్, వరంగల్ జంటనగరాలుగా మారాలని ఆకాంక్షించారు. ఔటర్ రింగ్‌రోడ్ నిర్మాణం, మామునూరు విమానాశ్రయం ఆధునీకరణలతోపాటు, రెండు ప్రాంతాల మధ్య పెద్ద విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేయాలనే ఆలోచన ఉన్నట్లు తెలిపారు. ఇది మౌలిక సదుపాయాల కల్పనతోపాటు స్థిరమైన అభివృద్ధికి మార్గం సుగమం చేస్తుందని తెలిపారు.వరంగల్, కరీనగర్ మధ్యలో భారీ డంపింగ్ యార్డు నిర్మించి, అక్కడ నగర వ్యర్థాలను విద్యుత్‌గా మార్చే ప్రణాళిక దేశవ్యాప్తంగా మార్గదర్శకంగా మారుతుందని సీఎం తెలిపారు. ఇలాంటి వేస్ట్?టు?ఎనర్జీ ప్రాజెక్టులు నీటి సమస్యలను తగ్గించి, విద్యుత్‌ను పెంచుతాయి. మున్సిపల్ కార్పొరేషన్ల అభివృద్ధితోపాటు, ఈ చొరవ గ్రీన్ ఎనర్జీ మోడల్‌గా పనిచేస్తూ, ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిగా నిలుస్తుంది. ఫలితంగా, స్థానిక సమాజాలకు శుభ్రత, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.విమానాశ్రయం, రింగ్ రోడ్‌తో కలిసి ఈ జంట నగరాలు ఆకర్షణీయ పెట్టుబడి కేంద్రాలుగా మారతాయి. వ్యాపారం, పటకం, ఉత్పాదక రంగాలు ఊపందుకుని, ఉద్యోగాలు సృష్టించే అవకాశం ఉంది. అయితే, భూమి సేకరణ, ఆర్థిక భారం వంటి సవాళ్లను అధిగమించాలి. విజయం కోసం ప్రభుత్వం, ప్రైవేటు భాగస్వామ్యాలు అవసరం. దీర్ఘకాలంలో, తెలంగాణ పట్టణాలలో అభివృద్ధి అసమానతలు తగ్గుతాయి.ప్రభుత్వ బడ్జెట్, కేంద్ర సహాయం, స్థానిక సహకారం ఈ ప్రాజెక్టుల వేగాన్ని నిర్ణయిస్తాయి. ఇప్పటికే విజయవంతమైన హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ ఆధారంగా, ఇక్కడ కూడా సామర్థ్యవంతమైన ప్రణాళికలు ఫలిస్తాయి. మొత్తంగా, ఈ చొరవ తెలంగాణను ఆధునిక రాష్ట్రంగా రూపొందిస్తూ, గ్రామీణ?పట్టణ సమతుల్యతను సాధిస్తుంది.

# ఎంపీ వద్దిరాజు కొత్తగూడెం 54వ డివిజన్ లో ఎన్నికల ప్రచారం



కొత్తగూడెం బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మునిసిపల్ మాజీ ఛైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మి తదితర నాయకులతో కలిసి కొత్తగూడెం 54వ డివిజన్ సవాయ్ బస్తీలో ప్రచారం నిర్వహించారు.ప్రచార కార్యక్రమంలో ఎంపీ రవిచంద్ర వెంట బీఆర్ఎస్ డివిజన్ అభ్యర్థి మాదాసు పద్మ, నాయకులు బొమ్మిడి రమాకాంత్ యాదవ్, రాజేష్ (కన్ని),బొమ్మడి శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నువ్వా, నేనా అన్నట్టు ప్రచారం

వికారాబాద్, ఫిబ్రవరి 8, రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు రసవత్తరంగా సాగుతున్నాయి. రంగారెడ్డి జిల్లా మెయినాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ కు ఎదురీత తప్పడం లేదు. రాష్ట్రంలో అధికారంలో ఉన్నామన్న ధీమా ఉందో లేక అభ్యర్థుల్లో గెలుపుపై నమ్మకం సన్నగిల్లిందో తెలియదు కానీ మొయినాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి నానాటికీ తీసికట్టుగా మారుతోంది.ఎన్నికల నగారా మోగి, ప్రచారం హోరెత్తాల్సిన సమయంలో కాంగ్రెస్ అభ్యర్థులు కనీసం ఇంటి గడప దాటకపోవడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్గా మారింది. మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థుల జాడ కనిపించడం లేదు. ప్రత్యర్థి పార్టీలు ఇంటింటి ప్రచారంతో దూసుకుపోతుంటే, కాంగ్రెస్ అభ్యర్థులు మాత్రం కనీసం ఓటర్లను కలిసే ప్రయత్నం కూడా చేయడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో సామాన్య ఓటర్లలో అసలు కాంగ్రెస్ పోటీలో ఉందా? లేక ముందే చేతులెత్తేసిందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.క్షేత్రస్థాయిలో పార్టీ గ్రాఫ్ పడిపోతుండటంతో అప్రమత్తమైన ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగి పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నారు. వరుస సమావేశాలు నిర్వహిస్తూ కార్యకర్తల్లో జోష్ నింపేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ, అభ్యర్థుల్లో కదలక లేకపోవడం ఆయనకు కూడా తలనొప్పిగా మారింది. నాయకులు మేకప్ వేస్తున్నా, క్షేత్రస్థాయిలో 'సీన్' మాత్రం రివర్స్‌ ఉండటం గమనార్హం.పార్టీ అంతర్గత వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం.. దీని వెనక ప్రధానంగా మూడు కారణాలు వినిపిస్తున్నాయి.అంతర్గత కుమ్ములాటలు... టికెట్ల కేటాయింపులో జరిగిన జాప్యం, అసంతృప్త నేతల సహాయ నిరాకరణ పార్టీని దెబ్బతీస్తోంది. మరో పక్క నాయకత్వ లోపం తేట తెల్లమవుతుంది. స్థానిక నాయకుల మధ్య సమన్వయం లేకపోవడంతో క్యాడర్ ఎటు వెళ్లాలో తెలియక అయోమయంలో ఉంది.గెలుపుపై ధీమా లేకపోవడంతో అభ్యర్థులు ఖర్చు పెట్టేందుకు వెనకాడుతున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. నాయకులు ఏసీ రూముల్లో సమావేశాలు పెడితే ఓట్లు రావు, ప్రజల్లోకి వస్తేనే ఫలితం ఉంటుంది అని కాంగ్రెస్ సానుభూతిపరులే బహిరంగంగా వ్యాఖ్యానిస్తుండటం గమనార్హం.మొత్తానికి మొయినాబాద్ మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకోవాలనుకున్న కాంగ్రెస్ కల, ప్రస్తుత 'ప్రచారలోపం' చూస్తుంటే కల్లగానే మిగిలిపోయేలా ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. తక్షణమే వ్యూహం మార్చకపోతే 'చేయి' జారిపోవడం ఖాయంగా కనిపిస్తోంది.

## ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులకు అస్వస్థత తెలిసినా పట్టించుకోని వార్డెన్

బెల్లంపల్లి ఫుడ్ పాయిజన్ విషయం బయటకు తెలిస్తే పరువు పోతుందని విద్యార్థినులకు హాస్టల్ వార్డెన్ ఆర్ఎంపీ వైద్యుడితో చికిత్స చేయించారు. 108కి కాల్ చేయమని విద్యార్థినులు వేడుకున్నా.. కనికరించకుండా అలాగే చూస్తూ హాస్టల్ సిబ్బంది కూర్చున్నారు. అన్నంలో పురుగులు వచ్చాయని తెలిపినా పడేయకుండా అలానే తినాలని విద్యార్థినులపై కర్కశత్వం ప్రదర్శించారు. బెల్లంపల్లి ప్రభుత్వ ఎస్సీ బాలికల హాస్టల్ ఫుడ్ పాయిజన్ ఘటనలో విస్తుగొలిపే విషయాలు బయటపడ్డాయి. అన్నంలో పురుగులొచ్చి 40 మంది విద్యార్థినులు అస్వస్థత కు గురయ్యారు. తీవ్ర వాంతులు చేసుకొని, కళ్ళు తిరిగి, ఎక్కడికక్కడే కుప్పకూలారు. విషయం బయటకు తెలిపిస్తే పరువు పోతుందని అస్వస్థతకు గురైన విద్యార్థినులకు ఆర్ఎంపీ వైద్యుడితో ఇంజక్షన్, టాబ్లెట్ ఇప్పించారు. సాయంత్రం 7:30 గంటలకు విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారని ఫోన్ చేసి తెలపగా, రాత్రి 10 గంటలకు హాస్టల్ వద్దకు వెళ్లారు. ఆ మూడు గంటలు నరకం అనుభవించామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేసారు.

# సిట్ దారెటు... దొరకని సాక్ష్యాలు...

హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రస్తుతం రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్‌పై జరుగుతున్న ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణ.. ఓ పొలిటికల్ డ్రామానేనా!? అంటే, అవుననే రాజకీయ విశ్లేషకు లు, సాంకేతిక రంగ, న్యాయ నిపుణుల నుంచి సమాధానం వస్తోంది. అంతిమంగా ఇదంతా ఒక పొలిటికల్ డ్రామా లాగా మిగిలిపోతుందని రాజకీయ విశ్లేషకులు కుండబ ద్దలు కొట్టినట్టుగా చెబుతుండటంతో.. సిట్ విచారణ కూడా పొలిటికల్ డ్రామాగా మారబోతుందా అనే అనుమానాలు బలపడుతు న్నాయి. అనుమానమేలేదు, జరిగేది ఇంతే అని ఆయా రంగాల నిపుణులు, రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏవైనా.. ప్రత్యర్థులు, ప్రతిపక్షాలు, ప్రధాన నేతలు.. ఇలా అనేక మందికి సంబంధించిన ఫోన్లను ట్యా పింగ్ చేయడం ద్వారా ముందుగానే వారి ఆలోచనలను తెలుసుకుంటాయి. తద్వారా వారికి అడ్డుకట్ట వేసేందుకు వీలుగా వ్యూహా లు పన్ని.. ప్రతిపక్ష నేతలు, కీలక ప్రజాప్రతినిధులు, ప్రత్యర్థులకు చెక్ పెట్టడానికి 'నిఘా' వ్యవస్థలను వాడుకుంటున్నాయనే విమర్శ లు ఉన్నాయి.అయితే ఇది కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వానికే పరిమితం కాదు.. అనేక రాష్ట్రాల్లో, ఆఖరికి కేంద్రంలోనూ ఇలాగే నిఘా పెట్టే అవకాశాలు కూడా ఉంటాయని నిపుణులు చెబుతుండటం గమనార్హం. అం టే ఇక్కడా, అక్కడా అనే తేడా లేకుండా ప్ర భుత్వాలు ఇలాంటి వ్యవహారాలను గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తుంటాయని స్పష్టమవుతున్నదిఇలాంటి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాలను నడిపించడానికి అత్యంత అధునాతన సాంకేతికత, పరికరాలు కావాల్సి ఉంటుంది. తా జా సంఘటనలో 'పెగాసస్' సాంకేతికతను వాడినట్టుగా చెప్పుకుంటున్నారు. ఇలాంటి సాంకేతికత, పరికరాలు ఇజ్రాయెల్‌లో లభిస్తుంటాయి. అయితే, ఇలాంటి పరికరాలను ఏ ప్రభుత్వం కూడా అధికారికంగా తెప్పించుకోజాలదని నిపుణులు అంటున్నారు.ట్యాపింగ్‌కు ఉపయోగించే పరికరాలను ఇతర పేర్లతో తెప్పించుకుని, కస్టమ్స్ చెల్లించి మరీ ఉపయోగిస్తారని తెలుస్తుంది. అంటే.. ఎక్కడా కూడా ఈ పరికరాలకు సంబంధించిన అధికారిక రికార్డులు ఉండవనే నిఘా వర్గాల నిపుణులు చెబుతున్నారు. ఇంత చేస్తున్నా.. ఏ ప్రభుత్వం కూడా బహిరంగంగా తాము ఇలా నిఘా పెట్టామనే విష యాన్ని చెప్పుకోలేవుఇలా అత్యాధునిక సాంకేతికతో కూడిన పరికరాల ఉపయోగించి.. ఎవరికి సంబంధించిన సమాచారం కావాలనేది పైస్థాయిలో ఉండేవారు ఆదేశిస్తారు. కిందివారు దానిని పాటించి సమాచారాన్ని సేకరిస్తారు. ఇలా సేకరించిన సమాచారాన్ని కూడా అధికారిక పత్రాల్లో కాకుండా.. సాధారణ కాగితాలపై, చిన్న స్లిప్‌లపై పంపిస్తారు. ఇలా వచ్చిన సమాచారం చూసుకున్న తరువాత.. సదరు పైస్థాయి నేతలు, అధికారులు ఆ కాగితాన్ని లేదా.. సమాచారం వచ్చిన దానిని కాల్చిపారేస్తారని నిఘా వర్గాల్లో పనిచేసే నిపుణులు చెబుతున్నారు.దీనివల్ల అటు ఎవరు ఆదేశించారనేది తెలియదు.. ఆ సమాచారం ఏమిటనేది కూడా మిగలదు. దీనితో ఇదంతా కేవలం డ్రామాగా మిగులుతుందని నిఘా వర్గాల నిపుణులు విశ్లేషి స్తున్నారు. ఇప్పుడు జరుగుతున్న సిట్ విచారణలో కూడా ఏ సమాచారం.. ఎవరి గురిం చి.. ఎప్పుడు కావాలని ఎవరు ఆదేశించారనేది తెలియదు. సీఎం నుంచి కిందిస్థాయి పోలీసు కానిస్టేబుల్ వరకు దీనిని ఎవరూ నిర్ధారించలేదు. అలాగే వచ్చిన సమాచారం ఏమిటనేది ఎక్కడా రికార్డులు ఉండవు. ఫైళ్లు అసలే ఉండవు. అంటే అది నిజమని చెప్పే ఒక్క సాక్ష్యం కూడా లేదనే చెప్పవచ్చు. కేసు ఇక కోర్టులో ఏం నిలుస్తుంది.? అని విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు.వాస్తవానికి ప్రభుత్వం గతంలో జరిగిన సంఘటనలకు, ఫోన్ ట్యాపింగ్‌పై సిట్ వేసి విచారణ చేయిస్తోంది. ఇప్పుడు విచారణలో ఏం తేలినా.. అప్పట్లో ప్రతిపక్ష నేతలు, ముఖ్యమైన ప్రజాప్రతినిధులు, ప్రత్యర్థులు ఏం చేశారనే సమాచారం కూడా ఇప్పుడు విచారణ ఎదుర్కొంటున్న వారికి తెలిసి ఉంటుందని.. అయితే బయటపెట్టలేని పరిస్థితుల్లో ఉండటంతో వాటికీ

## భారత 3వ రాష్ట్రపతి, భారతరత్న జాకిర్ హుస్సేన్ -నేడు ఆయన జయంతి



డాక్టర్ జాకిర్ హుస్సేన్ భారత 3వ రాష్ట్రపతి గా మే 13 1967 నుండి 1969 మే 3 న మరణించినంతవరకు పనిచేశారు. ఫిబ్రవరి 8, 1897 న జాకిర్ హుస్సేన్ హైదరాబాదు భారతదేశం ( తెలంగాణ రాజధాని హైదరాబాద్)లో జన్మించాడు. ఇతని తండ్రి పఖ్తూన్ జాతికి చెందినవాడు. ఇతడు హైదరాబాదు నుండి ఉత్తరప్రదేశ్ లోని ఫరూఖాబాద్ జిల్లా ఖాయిమ్ గంజ్ కు వలస వచ్చాడు. హుసేన్ ఇటావా (ఉత్తరప్రదేశ్) లోని 'ఇస్లామియా ఉన్నత పాఠశాల' లో చదువుకున్నాడు, ఉన్నతవిద్య అలీఘర్ లోని ఆంగ్లో మహమ్మడన్ ఓరియంటల్ కాలేజిలో అభ్యసించాడు. ఆయన విద్యార్థిసంఘ నాయకుడిగా పనిచేశారు. హుసేన్ 23 సంవత్సరాల వయస్సులో ఢిల్లీ దగ్గర, ఒక జాతీయ ముస్లిం విశ్వవిద్యాలయాన్ని స్థాపించి, దానికి జామియా మిల్లియా ఇస్లామియా అనే పేరు పెట్టాడు. తరువాత ఇతను విత్తశాస్త్రంలో పి.హెచ్.డి. చేసేందుకు, 'బెర్లిన్ విశ్వవిద్యాలయానికి జర్మనీ వెళ్ళాడు. జర్మనీలో ఉన్నప్పుడు గాలిబ్ జీవితగాథ, కవితాసంగ్రహాలను క్రోడీకరించాడు. భారతదేశానికి తిరిగి వచ్చి, జామియా మిల్లియా ఇస్లామియాకు మార్గదర్శకుడిగా మారాడు. బ్రిటిష్ వారితో పోరాటానికి, మహాత్మా గాంధీతో చేతులుకలిపి, "బేసిక్ విద్య" పై కఠోర పరిశ్రమ చేశాడు. భారతదేశంలో విద్యాభ్యుదయానికి శ్రమించాడు. ఈ కాలంలో హుసేన్ ఉత్తమ దార్శనికుడిగా, భారత విద్యావిభాగ మార్గదర్శకునిగా గుర్తింపు పొందాడు. తమ రాజకీయ ప్రత్యర్థియైన మహమ్మద్ అలీ జిన్నా చేతగూడా పొగడబడ్డాడు. తన వ్యక్తిగత సంపదనంతా భారతదేశానికి ధారబోసిన దేశభక్తుడు. భారత స్వాతంత్ర్యం తరువాత, అలీఘర్ ముస్లిం యూనివర్శిటి వైస్ ఛాన్సలర్ పదవి చేపట్టారు. స్వాతంత్ర్యం వచ్చిన ప్రథమ దశలో విద్యార్థుల ఉద్యమాలను, ముఖ్యంగా అలీఘర్ లో అదుపులో ఉంచుటకు ఇతని నియామకం ఎంతో ఉపయోగపడింది. వైస్ ఛాన్సలర్ పదవీకాలం ముగిసిన తరువాత 1956 లో పార్లమెంటు సభ్యునిగా నామినేట్ చేయబడ్డాడు. 1957 లో బీహారు గవర్నరుగా నియమింపబడి, పార్లమెంటుకు రాజీనామాచేశాడు. బీహారు గవర్నరుగా 1957 నుండి 1962 వరకు సేవలందించిన తరువాత 1962 నుండి 1967 వరకు భారత ఉప రాష్ట్రపతి పదవిని అలంకరించాడు. తదనంతరం మే 13 1967 న భారతరాష్ట్రపతిగా ఎన్నుకోబడ్డాడు. ఇతని ప్రథమ ఉపన్యాసంలో "మొత్తం భారతదేశం నా ఇల్లు, ప్రజలందరూ నా కుటుంబం" అని పేర్కొన్నాడు. అత్యల్పకాలం రాష్ట్రపతి పదవి నిర్వహించిన మొదటి వ్యక్తి. రాష్ట్రపతి పదవిలో ఉండగా మరణించిన మొదటి వ్యక్తి కూడా ఆయనే. ఇప్పటి వరకు ఇద్దరు రాష్ట్రపతులు పదవిలో ఉండగా – డా.జాకీర్ హుస్సేన్, ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్ లు మరణించారు. ఈయన చేసిన సేవలకు కేంద్ర ప్రభుత్వం 1963 లో 'భారతరత్న' పురస్కారాన్ని అందించింది.

## ఫిబ్రవరి 15న టిటిడి ఆధ్వర్యంలో మహాశివరాత్రి ఆధ్యాత్మిక వైభవమ్

తిరుపతి, ఫిబ్రవరి 07. టిటిడి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 15వ తేదీన మహాశివరాత్రి సందర్భంగా తిరుపతిలోని మహతి కళాక్షేత్రం, కపిలతీర్థం, అన్నమాచార్య కళామందిరం, రామచంద్ర పుష్కరిణిలలో మహాశివరాత్రి ఆధ్యాత్మిక వైభవమ్ ను సాయంత్రం 06 గం.ల నుండి అర్ధరాత్రి 12 గం.ల వరకు నిర్విరామంగా ఆధ్యాత్మిక, సాంస్కృతిక, ధార్మిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా హెచ్ డి పి పి, ఎస్వీ సంగీత నృత్య కళాశాల ఆధ్వర్యంలో పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక, ధార్మిక కార్యక్రమాలు జరుగనున్నాయి. పూర్వ కాలంలో మహాశివరాత్రి సందర్భంగా సనాతన హిందూ ధర్మ సంప్రదాయంలో భాగంగా భక్తులు ఆలయాలకు చేరుకుని రాత్రంతా భజనలు, హరికథలు తదితర భక్తి కార్యక్రమాలతో జాగరణ చేసేవారు. ప్రస్తుతం అదే పంథాలో భక్తులను సంప్రదాయ పద్ధతిలో భక్తి మార్గం వైపు నడిపించేందుకు తిరుపతిలోని సదరు కేంద్రాలలో భక్తి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. భక్తులందరూ విచ్చేసి పరమ శివుని అనుగ్రహం పొందాలని కోరడమైనది. లింగోద్భవ సమయానంతరం భక్తాదులకందరికి ప్రసాద వితరణ చేయనున్నారు.తిరుపతి మహతి క్షేత్రంలో ఎం. సరళ బృందంచే శివస్తోత్ర పారాయణం, జి. ప్రభాకర్ శర్మచే పురాణ ప్రవచనం, సి. హరనాథ్ నేతృత్వంలో మోహినీ భస్మాసుర నృత్య రూపకం, జయంతి సావిత్రి ఆధ్వర్యంలో భక్త శిరియాళ హరికథ, సంప్రదాయ పాఠశాల విద్యార్థినులు ఆధ్వర్యంలో శివ భజనామృతం చేపడుతారు.కపిలతీర్థంలో వి. ప్రసన్న లక్ష్మి బృందంచే శివస్తోత్ర పారాయణం, శ్రీ ఆముదాల మురళి ఆధ్వర్యంలో పురాణ ప్రవచనం, సి. హెచ్. జగదీష్ ఆధ్వర్యంలో లింగోద్భవ వైభవం నృత్య రూపకం, శ్రీ వై. వేంకటేశ్వర్లుచే సతీ తులసి హరికథ, సంప్రదాయ పాఠశాల విద్యార్థినులు ఆధ్వర్యంలో శివ భజనామృతం చేపట్టనున్నారు.అన్నమాచార్య కళామందిరంలో జి. ఇందిరారాణి బృందంచే శివస్తోత్ర పారాయణం, వి. నిర్మలా బాయ్ చే పురాణ ప్రవచనం, సి.హెచ్. అజయ్ కుమార్ బృందంచే పార్వతి పరిణయం నృత్య రూపకం, జె. కృష్ణ కుమారి చే పార్వతి పరిణయం హరికథ, సంప్రదాయ పాఠశాల విద్యార్థినులుచే శివ భజనామృతం కార్యక్రమాలను చేపడుతారు.రామచంద్ర పుష్కరిణిలో జె. రాజకుమారి బృందంచే శివస్తోత్ర పోరాయణం, కె. నారాయణ రావు చే పురాణ ప్రవచనం, సి. సాయి కిషోరి బోస్ ఆధ్వర్యంలో శివ లీలలు నృత్య రూపకం, ఎం. రాముడు ఆధ్వర్యంలో భక్త కన్నప్ప హరికథ, సంప్రదాయ పాఠశాల విద్యార్థినులచే శివ భజనామృతం నిర్వహిస్తారు.

## అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తుంది మంత్రి కోమటిరెడ్డి



నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి 11వ డివిజన్ నుంచి పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి దండంపల్లి నాగజ్యోతి పరశు రాం కి మద్దతుగా విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గుండ్లపల్లి ఎక్స్ రోడ్ ? మామిళ్ళగూడెం, కతాల్ గూడెం ప్రాంతాల్లో నిర్వహించిన రోడ్ షోలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, నల్గొండ అభివృద్ధి కొనసాగాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ప్రజల సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల మెరుగుదల, సమగ్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తుందని మంత్రి పేర్కొన్నారు.

## బెల్లంపల్లి ఫుడ్ పాయిజన్ ఘటనపై.. ఎమ్మెల్సీ మల్క కొమరయ్య సీరియస్



బెల్లంపల్లి మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ ఘటనపై ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య మండిపడ్డారు. విషయం తెలుసుకొని శనివారం హుటాహుటిన బెల్లంపల్లి ప్రభుత్వ అస్పత్రికి వెళ్లి విద్యార్థినులను పరామర్శించారు.

బాధిత విద్యార్థినులతో మాట్లాడి ఫుడ్ పాయిజన్ ఘటనపై ఆరా తీసారు. విద్యార్థినుల క్షేమ సమాచారం తెలుసుకొని.. వారికి మెరుగైన వైద్యం అందించాలని అస్పత్రి సూపరింటెండెంట్, డాక్టర్స్ అస్పత్రి సిబ్బందిని ఆదేశించారు.

ప్రతిసారి గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ ఎందుకు జరుగుతోంది. అధికారుల పర్యవేక్షణ ఎందుకు కొర్వడుతోంది? పై విషయాలపై పూర్తి స్థాయి విచారణ చేసి సమగ్ర రీపోటర్ ఇవ్వాలని ఆదేశించారు.

ఈ ఘటనకు బాధ్యులు ఎవరో నిగ్గు తెల్చాలి, మళ్ళీ ఇలాంటివి జరగకుండా చూడాలని ఆదేశించారు. ఫుడ్ పాయిజన్ ఎందుకు జరిగింది, విద్యార్థిలు ఇలాంటి ఫుడ్ తీసుకోవడం వాళ్ళ అశ్వస్థ కు గురయ్యారు... ఇలాంటివి జరగకుండా ఇలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో రిపోర్ట్ హెల్త్ డైరెక్టర్ కు పంపాలని ఆదేశించారు.

ఎమ్మెల్సీ మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరగడం బాధాకరం. ఇది పూర్తిగా గురుకులాలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం . పిల్లల ప్రాణాలంటే మీకు లెక్కలేదా..? ఎన్ని సార్లు రిపీట్ అవుతాయని అన్నారు.

గురుకులాలపై పర్యవేక్షణ లేకపోవడం వల్లే తరుచూ ఇలాంటి ఘటనలు . ఈ ఫుడ్ పాయిజన్ ఘటనపై సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు.

## ఈ నెల 8వ తేదీ నుంచి 18 వరకు శ్రీశైలంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, ఆలయ చైర్మన్, బోర్డుసభ్యుల ఆహ్వానం



అమరావతి, ఫిబ్రవరి 7 : మహా శివరాత్రి సందర్భంగా ఈనెల 8వ తేదీ నుంచి 18 వరకు శ్రీశైలంలో బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి చంద్రబాబును ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, ఆలయ బోర్డు ఛైర్మన్ రమేష్ నాయుడు, ధర్మకర్తల మండలి సభ్యులు, అధికారులు క్యాంప్ కార్యాలయంలో కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను సీఎం చంద్రబాబుకు అందజేశారు. ఆలయ పండితులు వేద మంత్రోచ్చారణలతో ఆశీర్వచనం ఇచ్చారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను ఎమ్మెల్యే, ఆలయ బోర్డు సభ్యులు సీఎంకు వివరించారు. భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు, భద్రత, రవాణా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను సీఎం ఆదేశించారు. అదే విధంగా మహానందిలో జరిగే మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు కూడా సీఎం చంద్రబాబును ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ఆహ్వానించారు.

## కాంగ్రెస్ లో వర్గపోరు రెబెల్స్ వ్యవహారం పై టీపీసీసీ సీరియస్

హైదరాబాద్ జగిత్యాల కాంగ్రెస్ లో వర్గవిభేదాలపై పార్టీ స్పందించింది. సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ పెద్దలు చర్యలకు సిద్ధమయ్యారని సమాచారం. జగిత్యాలలో బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన ఎమ్మెల్యే సంజయ్ మనుషలకి బీ ఫారం ఇచ్చి, తన అనుచరులకు బీ ఫారం ఇవ్వకుండా మోసం చేశారని, జీవన్ రెడ్డి తన అనుచరులను స్వతంత్ర అభ్యర్థులుగా బరిలోకి దింపారు. కాంగ్రెస్ పార్టీ బీ ఫారంపై పోటీ చేస్తున్న అభ్యర్థులను, జీవన్ రెడ్డి లాంటి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఓడించడం క్రమశిక్షణారాహిత్యంగా అధిష్ఠానం భావిస్తోంది. వర్గపోరు వల్ల ఒకరి అనుచరులను ఇంకొకరు ఓడించడం పార్టీకి నష్టం కలిగిస్తుందని అధిష్ఠానం భావిస్తోంది. మరోవైపు గద్వాల, మహబూబాబాద్ లాంటి ప్రాంతాల్లో కూడా కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు బయటపడడంతో, రెబల్ అభ్యర్థుల బలం ముందు కాంగ్రెస్ అభ్యర్థులు ఓడిపోతారని పార్టీ సీనియర్ నాయకుల భావన. దీంతో జగిత్యాలతో పాటు వర్గపోరు ఉన్న అన్ని ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి పెట్టాలని ఇన్చార్జి మంత్రులకు రేవంత్ రెడ్డి ఆదేశాలు ఇచ్చారు.

## నగరంలో 'ఇస్కాన్ 2026' సదస్సు ప్రారంభం

ఇండియన్ సొసైటీ ఫర్ స్టడీ ఆఫ్ పెయిన్(ఇస్ కాన్ 2026) 40వ వార్షిక సదస్సును సోమాజిగూడలోని ది పార్కు హోటల్లో ఇండీ యన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) జాతీయ తాజా మాజీ అధ్యక్షుడు డాక్టర్ దిలీప్ భానుశాలి ప్రారంభించారు. తొలుత మీడియా సమావేశంలో సొసైటీ జాతీయ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ కృష్ణ పొద్దార్, అనురాగ్ అగర్వాల్, తదితరులు కలిసి సదస్సు వివరాలు వెల్లడించారు. మూడు రోజుల సదస్సులో యువ వైద్యులకు శిక్షణ, సైంటిఫిక్ ప్రోగ్రామ్ ఉంటాయి. నొప్పి నివారణలో ఆధునిక విధానాలపై నిపుణులు ప్రసంగిస్తారు.

## భీమన్నకు పట్టు వస్త్రాల సమర్పణ, బద్ది పోచమ్మ అమ్మవారికి సారే సమర్పణ.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** గత ఆరు సంవత్సరాలుగా కొనసాగుతున్న శ్రీ రాజరాజేశ్వరి సేవా సమితి భక్తి కార్యక్రమం. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీ రాజరాజేశ్వరి సేవాసమితి ఆధ్వర్యంలో శ్రీ భీమేశ్వర స్వామి వారికి పట్టు వస్త్రాల సమర్పణ, శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారికి సారే సమర్పణ కార్యక్రమాన్ని శనివారం రోజున భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

ఈ కార్యక్రమం గత ఆరు సంవత్సరాలుగా నిరంతరాయంగా కొనసాగుతూ వస్తుండడం విశేషం. ఆలయ సంప్రదాయాలను, ఆచారాలను కాపాడుతూ సేవాసమితి సభ్యులు ఈ పుణ్యకార్యాన్ని నిర్వహిస్తున్నారు.



ఈ సందర్భంగా ఆలయంలో దేవస్థానం కార్యనిర్వాక అధికారి ఎల్. రమాదేవి పాల్గొని స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఏఈఓ లు శ్రావణ్ కుమార్, అశోక్ కుమార్, సీనియర్ అసిస్టెంట్లు ఎడ్ల శివ సాయి, పురాణం వంశీ మోహన్ శర్మ, అకౌంట్స్ విభాగానికి చెందిన హార్వార్దర్ ఆగమ రావు తదితరులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యల పాల్గొని స్వామి అమ్మవార్ల ఆశీస్సులు పొందారు.

ఈ కార్యక్రమం సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తి, ఆధ్యాత్మిక వాతావరణంతో మారిమోగాయి.

## అవినీతి రహిత పాలన, సుపరిపాలన కోసం వేములవాడలో బిజెపి అభ్యర్థులను గెలిపించండి.

### బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ చెన్నమనేని వికాస్ రావు.




**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** అవినీతి రహిత పాలన సుపరిపాలన కోసం వేములవాడ మున్సిపల్ ఎన్నికలలో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని వేములవాడ నియోజకవర్గ బిజెపి పార్టీ ఇంచార్జ్ చెన్నమనేని వికాస్ రావు పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం రోజున వేములవాడ బిజెపి అభ్యర్థుల పక్షాన ఆయన పలు వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బిజెపి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడకు వచ్చారని, వేములవాడ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద నిధులు లేవని, కేంద్ర ప్రభుత్వమే గ్రామపంచాయతీలకు, మున్సిపాలిటీలకు నిధులు కేటాయిస్తుందన్నారు. మున్సిపల్ ఎన్నికలలో ఇతర పార్టీ అధికారంలోకి వస్తే నిధులు రావడం కష్టంగా మారుతుంది అన్నారు. బిజెపికి మున్సిపల్ అప్పగిస్తే కేంద్రం నుంచి నేరుగా అధిక మొత్తంలో కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ద్వారా నిధులు వస్తాయన్నారు. ఇప్పటికే కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ వేములవాడ ఏరియా ఆసుపత్రిలో రెండు కోట్ల సి.ఎస్.ఆర్ నిధులతో ఆసుపత్రికి పరికరాలు అందించారని, విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేశారని, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఫీజులను చెల్లింపు చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ బిజెపి నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలీసుల ఆరోగ్యంపై సెమినార్: బాలానగర్ పీఎస్‌లో స్ట్రోక్ అవగాహన సదస్సు




**కూకట్పల్లి (ప్రజాబలం) ఫిబ్రవరి 07:**నిరంతరం పని ఒత్తిడిలో ఉండే పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆర్ఎన్‌సీ ( ఆర్ ఎన్ సి) హాస్పిటల్ ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ సి. రమేష్ సూచించారు బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులకు 'స్ట్రోక్ (పక్షవాతం) నివారణా మార్గాల' పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఒత్తిడితోనే ముప్పు.. నిపుణుల హెచ్చరిక:

శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు ఎదుర్కొనే మానసిక, శారీరక ఒత్తిడి వారిని స్ట్రోక్ బారిన పడేలా చేసే ప్రమాదం ఉందని డాక్టర్ రమేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక అంశాలను వివరించారు. స్ట్రోక్ వచ్చే ముందు కనిపించే ప్రాథమిక సంకేతాలను ఎలా గుర్తించాలో వివరించారు. స్ట్రోక్ వచ్చిన మొదటి కొన్ని గంటలు అత్యంత కీలకమని, సకాలంలో చికిత్స అందిస్తే ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చని తెలిపారు. ఆహారపు అలవాట్లు, క్రమం తప్పని వ్యాయామం, సరైన విశ్రాంతి ద్వారా స్ట్రోక్ ముప్పును ఎలా అరికట్టవచ్చో వివరించారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ సిఐ నర్సింహా రాజు మాట్లాడుతూ సిబ్బంది ఫిట్‌నెస్‌పై ఇటువంటి అవగాహన సదస్సులు ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. ఈ సదస్సులో ఎస్ఐలు సరితా రెడ్డి, హాజీ మియా, వినోద్ కుమార్, జిన్నోవా బయోఫార్మ ప్రతినిధులు నవీన్, ప్రశాంత్, ఆర్ఎన్‌సీ హాస్పిటల్ సిబ్బంది, పోలీస్ స్టేషన్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మద్యం పట్టివేత




**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఫిబ్రవరి 7 (ప్రజాబలం ప్రతినిధి)**రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలో అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టుకున్న సిరిసిల్ల పట్టణ పోలీసులు. వాటి విలువ 19,008/- రూపాయల విలువ గల(17.28లీటర్ల) మద్యం, ద్విచక్ర వాహనం, ఫోన్ల లు సీజ్ చేసి నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేశామని. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా అక్రమ మద్యం, డబ్బు రవాణాకు పాల్పడితే చర్యలు తప్పవని సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఓటర్లను ప్రలోభ పెట్టడానికి మద్యం ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం మేరకు సిరిసిల్లలోని సుభాష్ నగర్ కి వెళ్ళగా నిందితుడు రాచమల్లు రాము అనే వ్యక్తి ఈ రోజు తన మోటార్ సైకిల్ పై 19,008/-రూపాయలు విలువగల రాయల్ స్టగు విస్కీ180 ఎం.ఎల్ (96) మద్యం సీసాలను పెట్టుకొని 5వ వార్డ్ ఓటర్లలకు పంచడానికి వెళు తున్నడని ఈ మద్యం సీసాలు 5వ వార్డ్ నుండి బారాస పార్టీ తరుపున పోటి చేస్తున్న దార్నం అరుణ భర్త దార్నం లక్ష్మీనారాయణ గురించి తన భర్త దార్నం లక్ష్మినారాయణ మద్యం సీసాలను పంచుటకి తేమ్మనగా తిసుక వెల్తున్నని చెప్పగా పంచుల సమక్షంలో మద్యం సీసాలను, మోటార్ సైకిల్ ను స్వాదినం చేసుకొని నిందితుల పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించనైనది అని తెలిపినారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడితే వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

నిందితుల వివరాలు:

1. దార్నం అరుణ భ/శీ దార్నం లక్ష్మినారాయణ తీ/శీ సుభాష్ నగర్ సిరిసిల్ల.
2. దార్నం లక్ష్మినారాయణ, తీ/శీ సుభాష్ నగర్ సిరిసిల్ల.
3. మల్లికార్జున వైన్స్ పాత బస్టాండ్ సిరసిల్ల.
4. రాచమల్లు రాము o/శీ దేవదాస్, 26 సం లు, తీ/శీ సుభాష్ నగర్ సిరిసిల్ల.

స్వాదినపరుచుకోన్నవి :

1. రాయల్ స్టగు విస్కీ180 ఎం.ఎల్ (96) ,
2. మోటార్ సైకిల్ టీజీ 23 టీజీ 6196.
3. ఒక స్మార్ట్ ఫోన్.

## రాష్ట్ర ముఖ్యమంత్రి సభ కోసం ప్రజలకు తప్పని రవాణా తిప్పలు ప్రజలను ఇబ్బంది పెట్టి సభలు పెట్టడం సరైనది కాదు ప్రయాణికులు



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 7(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** వికారాబాద్ ప్రజులపరిగి సీఎం సభ సందర్భంగా వికారాబాద్ పరిసర గ్రామాలకు వెలిసిన బస్సులన్నింటిని పరిగి తరలించడంతో గ్రామాలకు వెళ్లాల్సినటువంటి ప్రజలందరూ కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కోరుకున్న ఒకే ఒక బస్సు రాకపోవడంతో ఈ రాత్రి ఎటు వెళ్ళాలో అర్థం కాని పరిస్థితులలో అనేకమంది ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నటువంటి పరిస్థితి స్థానిక ఎమ్మార్పీ పెట్రోల్ పంపు వద్ద వివిధ గ్రామాల నుండి వచ్చి కూరగాయలు అమ్ముకొని తిరిగి గ్రామాలకు వెళ్లాల్సినటువంటి రైతులు మహిళలు బస్సులు రావని వార్తతో ఎటు వెళ్లాలో దిక్కుతోచని స్థితిలో ఎమ్మార్పీ పెట్రోల్ పంపు వద్ద కనిపిస్తున్నటువంటి పరిస్థితి పాలకుల సభల కోసం జాతర్ల కోసం విద్యార్థులను స్థానిక రైతులను రోజువారిగా గ్రామాలకు ఒకే బస్సు వెళ్లే స్థానంలో కూడా రాకపోవడంతో చాలా ఇబ్బందికరమైనటువంటి పరిస్థితులు మహిళలు చిన్నపిల్లల్ని పెట్టుకొని బస్ స్టాప్ లో గంటల తరబడి వెయిట్ చేసి చీకట్లో ఎటు వెళ్ళాలో తెలియని గందరగోళం అయినటువంటి పరిస్థితి వికారాబాద్ లో ఉన్నది.




## బీజేపీ గేలుపు కాయం అని బీజేపీ ధరంపురి మున్సిపాల్ ఇన్చార్జి బలమురు అనిత

**జగిత్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 06 :** ధర్మపురి పట్టణంలోని 8 వార్డ్,15 వార్డుల్లో ఊపందుకున్న బిజెపి ప్రచారం ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని పూరి గుడిసెలు లేకుండా చెస్తామని అన్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు కార్యకర్తలు మాట్లాడుతూ... ధరంపురి మున్సిపల్ ఎలక్షన్ లలో పోటీ చేస్తున్న అభ్యర్థుల భవిష్యత్తు కోసం మీ పోరాడే నాయకులని బిజెపి నాయకులు, అని ప్రతి ఇంటికి,మరుగుదొడ్లు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలను బిజెపి ప్రభుత్వం,చేస్తున్న అభివృద్ధిని,ఇతర పథకాలను,అమలు చేసేది బిజెపి ప్రభుత్వంఅని అన్నారు,ప్రస్తుతం 8వ కోసం ఆర్థిక






8వ చాలా మంది 8వ వార్డు లో వీణ ఇంద్రకరణ్ ని,15వ వార్డు లో పూదరి పవన్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సివియర్ నాయకులు చంద్రశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దామర రామ సుధాకర్ రావు,మున్సిపల్ ఇంచార్జ్ బలమూరి వనిత,తాజా మాజీ జెడ్పిటిసి బత్తిని అరుణక్క,వెల్గుటూర్ మండల అధ్యక్షులు గోపతి జనార్ధన్,సంఘ తిరుపతి,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మర్పల్లి జెడ్పీహెచ్ఎస్ లో నేడే ఎంవి ఫౌండేషన్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం




**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 7 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో నేడే ఎంవి ఫౌండేషన్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం, మల్లెలు జిల్లుమనే వేళ మంచు కురిసే వేళ మళ్ళీ రావాలి మనమందరము కలవాలి అని 30 సంవత్సరాలుగా బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కొరకై నిరంతరము కృషి చేసిన వాలంటీర్స్ ఆర్గనైజర్స్ మండల ఇన్చార్యులు డివిజన్ ఇంచార్జిలు జిల్లా ఇన్చార్జిలు మరియు వ్యాపారవేత్తలు వ్యవసాయదారులు ఉద్యోగాస్తులు రాజకీయ నాయకులు తదితర పనులలో నిరంతరం అలుపెరగకుండా వారి వారి పనులలో నిమగ్నమైపోతున్నారు మనము 30 సంవత్సరాలుగా చేసిన ఫలితాలు ఎనో ఉన్నాయి. ఈనాటి పిల్లలే రేపటి బావి భారత పౌరులని బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కొరకై పాదయాత్రలు రచ్చబండ సమావేశాలు గ్రామపంచాయతీలో సమావేశాలు బడులలో పిల్లల తల్లిదండ్రుల సమావేశాలు కల్చరల్ ప్రోగ్రామ్స్ వీధి నాటకాలు అనేక రకాలుగా పిల్లలు చదువుకోవాలి అని వారికి కిందిస్థాయిలో మొబిలైజేషన్ చేసినటువంటి కార్యకర్తలు ఆనాడు చేసిన ఫలితం ఈ నాడు ఎంతో ఉంది ఆనాటి ఫలితాలను మనమందరం కలిసి ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఒక్కతాన ఉండి ఒక కుటుంబం గా మన నుండి ఎం వి ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థలో మౌలిక సూత్రాలకు కట్టుబడి మనము శిక్షణ తీసుకొని ఇతరులకు మాదిరికరంగా ఉండి పనులు చేశాం మరి ఫిబ్రవరి నెలలో 08.02.2026 ఆదివారంఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు మర్పల్లి జెడ్ పి హెచ్ ఎస్ హైస్కూల్లో సమావేశం ఏర్పాటు చేసుకోవాలనుకుని మనం అందరం కలుస్తున్నాంప్రతి ఒక్కరు సమాధానం ఇచ్చి ఈ గ్రూపులో లేనటువంటి వారికి కూడా వారి నంబర్లు యాడ్ చేయగలరు కార్యక్రమానికి ముఖ్య అతిథులు స్టేట్ కోఆర్డినేటర్ రాజేంద్రప్రసాద్, కోఆర్డినేటర్ భాస్కర్ గౌడ్, మండల ఇన్చార్జి లో బిక్షపతి, బిక్షపతి, శంకర్, మర్పల్లి మండల ఎం వి ఫౌండేషన్ కార్యకర్తలు సకాలంలో వచ్చి సమావేశాన్ని విజయవంతం చేయాలని ప్రేమతో ఆహ్వానిస్తున్నాం

# విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 07 :** సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శనివారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల షెడ్యూల్డ్ కులాల సమీకృత బాలికల వసతి గృహంలో అస్వస్థతకు గురై మండల కేంద్రంలోని ప్రభుత్వ కెమికల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను పరామర్శించారు.అనంతరం వసతి గృహ భవనాన్ని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్,జిల్లా షెడ్యూలు కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్ లతో కలిసి సందర్శించి



వసతి గృహ వార్డులు, వంటశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ మధ్యాహ్నం భోజనంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందిస్తుందని తెలిపారు. శుక్రవారం రాత్రి భోజనం అనంతరం 16 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురి కావడంతో తక్షణమే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స అందించడం జరిగిందని, వైద్యులు తెలిపిన వివరాల ప్రకారం విద్యార్థినులు పూర్తిగా కోలుకున్నారని,శనివారం సాయంత్రం ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ చేస్తారని తెలిపారు. ఈ చర్య పై వసతి గృహ సంక్షేమ అధికారి సుజాత కు షోకాజ్ నోటీస్ జారీ చేయడం జరిగిందని, వివరణ అనంతరం తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ కార్డుల కొరకు దరఖాస్తుల స్వీకరణ

## జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్,కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 07** :అక్రిడిటేషన్ కార్డుల జారీ కొరకు అర్హులైన జర్నలిస్టుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్,కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. సమాచార,పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో అక్రిడిటేషన్ మాడ్యూల్ వెబ్ సైట్ ప్రారంభించడం జరిగిందని, 2026-28 సంవత్సరానికి గాను అక్రిడిటేషన్ కార్డుల జారీ కొరకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.ప్రస్తుతం కొనసాగుతున్న అక్రిడిటేషన్ కార్డుల గడువు ఈ నెల 28వ తేదీతో ముగియనుందని,అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు నూతన అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు.మీడియా యాజమాన్యాలు జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కొరకు తమ ప్రతినిధుల పేర్లను జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయానికి పంపించాలని, అట్టి జాబితాలో ఉన్న అభ్యర్థులు ఈ నెల 9వ తేదీ నుండి https://ipr.telangana.gov.in వెబ్ సైట్ ద్వారా దరఖాస్తులను సమర్పించవచ్చని తెలిపారు.

# మర్రిపల్లి బస్టాండ్ లో గుర్తు తెలియని మగ వ్యక్తి శవం.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** శనివారం రోజున వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామ బస్టాండ్ వద్ద సుమారు 50బి55 సంవత్సరాల వయసు కలిగిన ఒక మగ వ్యక్తి చనిపోయి ఉన్నాడు. ఇట్టి వ్యక్తిగత మూడు రోజుల నుండి మర్రిపల్లి బస్టాండ్ వద్ద ఉంటూ చెత్త కాగితాలు ఏరుకుంటూ, మెడలో రుద్రాక్ష, ఇతర మాలలు ధరించి, మతిస్థిమితం సరిగా లేకుండా ఉంటున్నాడు. శనివారం రోజు ఉదయం 11:30 గంటల సమయంలో బస్టాండ్ ముందు మూర్ఛ వచ్చి పడి




వెంటనే చనిపోయాడని స్థానికులు తెలిపారు. ఈ వ్యక్తి శవం వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు భద్రపరచడం జరిగింది. ఈ మగ వ్యక్తి శవాన్ని ఎవరైనా గుర్తుపట్టిన, బంధువులు గాని, పరిచయస్తులు గాని వెంటనే వేములవాడ రూరల్ పోలీసులకు సమాచారం అందించాలని, లేదా సెల్ నెంబర్ 8712656417 కు ఫోన్ చేసి తెలపాలని వేములవాడ రూరల్ పోలీసులు పేర్కొన్నారు.

# వేములవాడ 24 వ వార్డులో బిజెపి అభ్యర్థి శ్రీధర్ గెలుపే లక్ష్యంగా వికాస్ రావు ప్రచారం.

## మహిళల సంక్షేమం మోడీతోనే సాధ్యం.

## పట్టుదల కలిగిన వ్యక్తిని గెలిపించండి

## డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు.

**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ మున్సిపల్ ఎన్నికల పోరులో 24వ వార్డు రాజకీయం ఆసక్తికరంగా మారింది. బిజెపి అభ్యర్థిగా బరిలో ఉన్న వేములవాడ పట్టణ బిజెపి పార్టీ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ విజయమే లక్ష్యంగా శనివారం రోజున బిజెపి వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు వార్డులోని ప్రతి ఇంటింటికి పర్యటిస్తూ ఓటర్లను ఆత్మీయంగా పలకరించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వికాస్ రావు మాట్లాడుతూ ప్రధాని మోడీ మహిళల గౌరవం కోసం ఆపరేషన్ సింధూర్ వంటి కార్యక్రమాలతో అండగా నిలిచారని గుర్తు చేశారు. అదేవిధంగా 24వ వార్డు



మహిళలందరూ ఆపరేషన్ శ్రీధర్ చేపట్టి రాపల్లి శ్రీధర్ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. శ్రీధర్ మొండి పట్టుదల గలవాడని, ఏదైనా పని కావాలంటే పట్టుపట్టి సాధించే కార్యశీలి అని కొనియాడారు. శ్రీధర్ కు ఒక్క అవకాశం కల్పిస్తే వార్డు ప్రజలకు మెరుగైన మినరల్ వాటర్ సేవలందిస్తారని, మీలో ఒకడిగా ఉంటూ సమస్యలు పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. 24వ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దే సత్తా ఆయనకు ఉందని, గతంలో ఆయన చేసిన సేవలు అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్న వేములవాడకు మీ ఓటుతో బలం ఇవ్వండి.

## చేతి గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి.

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వేములవాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ పోటీ చేస్తున్న ఒకటవ వార్డు అభ్యర్థి సంఘ హనుమవ్వ, రెండో వార్డ్ అభ్యర్థి లింగంపల్లి జ్యోతి, మూడవ వార్డు అభ్యర్థి గుడిసె సంతోష లకు మద్దతుగా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శనివారం రోజున గడపగడపకు తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన ఇంటి ఇంటికి తిరుగుతూ గత రెండు సంవత్సరాలుగా నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను సవివరంగా వివరించినాడు.

కాంగ్రెస్ అభ్యర్థులు పోటీ చేస్తున్న స్థానాలలో చేతి గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

ఈ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా దారిలో ఉన్న చిన్న హోటల్లో మిర్చి బజ్జీలు వేసి అక్కడ ఉన్న వార్డు ప్రజలను, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఆశ్చర్యానికి లోన్ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజావాణి రద్దు

మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం ఫిబ్రవరి 07:మున్సిపల్ ఎన్నికల కోడ్ ఉన్నందున సోమ వారం జిల్లాలో "ప్రజావాణి రద్దు" : కలెక్టర్ మను చౌదరితెలంగాణ వ్యాప్తంగా పట్టణ స్థానిక సంస్థలకు సాధారణ ఎన్నికలు-2026 కు సంబంధించి ఎన్నికల నియమావళి పాటించవలసి ఉన్నందున, మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లో జిల్లా అధికారులు ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్నందున తేది: 09-02-2026 సోమవారం జరగవలసిన "ప్రజావాణి" ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ మను చౌదరి ఒక ప్రకటనలో తెలిపారు.

# దక్షిణ బద్రీనాథ్ ఆలయంలో ఉత్తరాఖండ్ కళ్యాణకారి సంస్థ ఆధ్వర్యంలో భవ్య ఆధ్యాత్మిక కార్యక్రమం



**మేడ్చల్ (ప్రజాబలం ప్రతినిధి) ఫిబ్రవరి 7:** మేడ్చల్ సమీపంలోని బండ మైలారం గ్రామం వద్ద ఉన్న దక్షిణ బద్రీనాథ్ ఆలయంలో ఉత్తరాఖండ్ కళ్యాణకారి సంస్థ ఆధ్వర్యంలో భవ్య ఆధ్యాత్మిక కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పన్నెండు జ్యోతిర్లింగాలలో మొదటిదైన సోమనాథ్ జ్యోతిర్లింగం యొక్క పవిత్ర శకలం, మరియు మా యమునా చాడీని ప్రతిష్టించారు. మహారాజ్ జీ పవిత్ర సందర్శన సందర్భంగా, భక్తులు చార్ ధామ్ యొక్క గొప్పతనం మరియు సోమనాథ్ శివలింగ శకలం యొక్క దైవిక ప్రాముఖ్యత గురించి ప్రవచనాలను విన్నారు. ఈ సోమనాథ్ శివలింగ శకలంలో శివుని దైవిక చైతన్యం, కరుణా శక్తి, మరియు అనుగ్రహం నిరంతరం నెలకొని ఉంటాయని విశ్వసిస్తారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా:సురేష్ సెమ్వాల్, అధ్యక్షుడు, ఉత్తరాఖండ్ చార్ ధామ్ తీర్థ పురోహిత్ మహాపంచాయత్ మరియు ఫైవ్ గంగోత్రి టెంపుల్ కమిటీ,డా. బ్రజేష్ సట్టి, జనరల్ సెక్రటరీ, చార్ ధామ్ తీర్థ పురోహిత్ మహాపంచాయత్ మరియు ఫైవ్ గంగోత్రి టెంపుల్ కమిటీ,ఎం. శ్రీలత శోభనా రెడ్డి, డిప్యూటీ మేయర్, జిహెచ్ఎంసి, తెలంగాణ ఆలయ కమిటీ సభ్యులు విక్రమ్, రికేష్ పెట్వాల్, రాజేష్ బడోని, స్మితా బడోని, అనిరుధ్ బడోని, రుద్ర బడోని, అనిల్ సింగ్, అనిల్ బండారి, రోషన్ సింగ్, విజయ్ లసిహ్యాల్ తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాల నివారణకు అవగాహన ఒక్కటే మార్గం....

## అత్యాశకు పోయి ఇబ్బందుకు లోనూకాకూడదు..

## .సైబర్ నేరాల నివారణకు జిల్లా పోలీసులతో కలిసి నడవండి

## .జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 7(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/ప్రస్తుతం సమాజాన్ని పట్టి పీడిస్తున్న సమస్యలలో ఆన్‌లైన్ మోసాలు అతిపెద్ద సమస్యగా మారాయి. సైబర్ నేరాల నుండి ప్రజలను రక్షించేందుకు తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ, సైబర్ సెక్యూరిటీ బ్రాంచ్ ఆధ్వర్యంలో "సైబర్ జాగృత దివాస్"ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పేరుతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. గడిచిన సంవత్సర కాలంలో సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 1050 సైబర్ అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది,సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన రూ. 35.72 కోట్లలో నుండి రూ. 7.36 కోట్లను హోల్డ్ చేసి, తిరిగి బాధితులకు అందించేలా చర్యలు తీసుకోవడం జరిగింది,ఈ సందర్భంగా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ అమాయక ప్రజల బలహీనతే, సైబర్ నేరాగాళ్ల బలంగా వివిధ రకాల సైబర్ మోసాలకు పాల్పడుతున్నారన్నారు,సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిన ఈ రోజుల్లో ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ ను వినియోగించి కొత్త పద్ధతుల్లో సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు అన్నారు. సైబర్ నేరాల గురించి అవగాహన కలిగి, అప్రమత్తంగా ఉండాలని అనవసర లింక్ లను ఓపెన్ చేసి, ఇబ్బందులకు గురి కావొద్దని అన్నారు,ఈజీ మనికి అలవాటు పడి, అత్యాశకు పోయి సైబర్ నేరగాళ్లు పన్నిన వలలో పడవద్దని, ఈజీ మని అంటే మోసం అని గుర్తించాలని అన్నారు,సైబర్ నేరాలకు గురిఅవుతున్న వారిలో విధ్యావంతులే అధికం అని, మల్టీ లెవెల్ మార్కెటింగ్, నకిలీ ట్రేడింగ్, పార్ట్‌టైమ్ ఉద్యోగాల, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, డిజిటల్ అరెస్ట్ వంటి ఆన్లైన్ మోసాల పట్ల అవగాహ కలిగి ఉండాలని, మొదట డబ్బులు వస్తున్నట్లు ఆశ చూపించి, ఆతర్వాత ఆన్లైన్ మోసాలకు పాల్పడతారని గుర్తించాలన్నారు,డిజిటల్ అరెస్ట్ అంటే ఎవ్వరూ బయపడాల్సిన అవ్వయం లేదని, అసలు డిజిటల్ అరెస్ట్ ఉండదని అన్నారు,ఆన్లైన్ లో అపరిచిత్తులతో పరిచయాలకు దూరంగా ఉండాలని, తెలియని లింక్స్,ఫిల్స్ ఓపెన్ చేసి మోసపోవద్దని అన్నారు,ఎవరైనా సైబర్ నేరాలకు గురి అయినట్లైతే వెంటనే (గోల్డెన్ అవర్)/48 గంటలలోపు 1930 కు కాల్ చేసి గాని, యన్.సి.ఆర్.బి.సైబర్ క్రైం పోర్టల్ నందు కాంప్లయింట్ నమోదు చేయాలని ఎస్పీ సూచించారు.






## కూకట్ పల్లిలో ఉద్రిక్తత

హైదరాబాద్ అఖిల భారత స్థాయి బ్రేక్ డౌన్ పిలుపులో భాగంగా శనివారం కూకట్పల్లిలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఓలా, ఉబెర్, రాపిడో సంస్థలకు చెందిన డ్రైవర్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ నిరసన వ్యక్తం చేశారు.కూకట్పల్లిలోని నెక్సస్ మాల్ సర్కిల్ వద్ద డ్రైవర్లు బైఠాయించి ఆందోళన చేపట్టారు. పెరిగిన జీవన వ్యయానికి అనుగుణంగా అటు రాష్ట్ర ప్రభుత్వం, ఇటు కేంద్ర ప్రభుత్వం చార్జీలను పెంచడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.డ్రైవర్ల కష్టార్జితంతో ఓలా, ఉబెర్, రాపిడో వంటి కార్పొరేట్ సంస్థలు కోట్లు గడిస్తున్నాయని, కానీ క్షేత్రస్థాయిలో కష్టపడే డ్రైవర్లకు మాత్రం న్యాయం జరగడం లేదని వారు వాపోయారు.సమ్మెకు విరుద్ధంగా రోడ్లపై వాహనాలు నడుపుతున్న డ్రైవర్లను నిరసనకారులు నిలిపివేశారు. తమ గోడును ప్రభుత్వానికి వినిపించేందుకే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అఖిల భారత స్థాయి బ్రేక్ డౌన్ పిలుపులో భాగంగా శనివారం కూకట్పల్లిలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఓలా, ఉబెర్, రాపిడో సంస్థలకు చెందిన డ్రైవర్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ నిరసన వ్యక్తం చేశారు.కూకట్పల్లిలోని నెక్సస్ మాల్ సర్కిల్ వద్ద డ్రైవర్లు బైఠాయించి ఆందోళన చేపట్టారు. పెరిగిన జీవన వ్యయానికి అనుగుణంగా అటు రాష్ట్ర ప్రభుత్వం, ఇటు కేంద్ర ప్రభుత్వం చార్జీలను పెంచడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.డ్రైవర్ల కష్టార్జితంతో ఓలా, ఉబెర్, రాపిడో వంటి కార్పొరేట్ సంస్థలు కోట్లు గడిస్తున్నాయని, కానీ క్షేత్రస్థాయిలో కష్టపడే డ్రైవర్లకు మాత్రం న్యాయం జరగడం లేదని వారు వాపోయారు.సమ్మెకు విరుద్ధంగా రోడ్లపై వాహనాలు నడుపుతున్న డ్రైవర్లను నిరసనకారులు నిలిపివేశారు. తమ గోడును ప్రభుత్వానికి వినిపించేందుకే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా ఫిబ్రవరి 11న పబ్లిక్ హాలిడే...

## జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ప్రావీణ్య



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 7(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు--2026 సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు,జిల్లాలో ఎన్నికలు నిర్వహించనున్న మున్సిపాలిటీల పరిధిలో ఫిబ్రవరి 11 (బుధవారం) నాడు ప్రభుత్వ సెలవుగా ప్రకటించినట్లు జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ప్రావీణ్య ఒక ప్రకటనలో తెలిపారు,ఈనెల 11న ఎన్నికలు జరగనున్న సంగారెడ్డి, సదాశివపేట, కోహిర్, జహీరాబాద్, నారాయణఖేడ్, జిన్నారం, ఆందోల్--జోగిపేట, ఇస్నాపూర్,ఇంద్రేశం, గడ్డపోతారం, గుమ్మడిదల మున్సిపాలిటీల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు,స్థానిక సంస్థలు, ప్రభుత్వ--ప్రైవేటు సంస్థలు, వ్యాపార సంస్థలకు పబ్లిక్ హాలిడే వర్తిస్తుందని కలెక్టర్ తెలిపారు,ఎన్నికలు జరగనున్న సంబంధిత మున్సిపాలిటీల పరిధిలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలు మరియు వ్యాపార సంస్థల (ఫర్మ్ములు)లో పనిచేస్తున్న ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ యాక్ట్, 1881 ప్రకారం వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని సంబంధిత యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు,ఎన్నికల పోలింగ్ నిర్వహణకు వినియోగించే అన్ని ప్రభుత్వ భవనాలు,విద్యా సంస్థలకు ఫిబ్రవరి 10 (మంగళవారం) నాడు కూడా సెలవు ప్రకటించినట్లు తెలిపారు, అదేవిధంగా,ఓట్ల లెక్కింపు కోసం వినియోగించే ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థల భవనాలకు లెక్కింపుకు ముందు రోజు అయిన ఫిబ్రవరి 12 (గురువారం) మరియు లెక్కింపు రోజు ఫిబ్రవరి 13 (శుక్రవారం) రెండు రోజుల పాటు లోకల్ హాలిడే వర్తిస్తుందని పేర్కొన్నారు,ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రతి ఓటరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కోరారు.

# వికారాబాద్ మున్సిపాలిటి పై కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయం...

## మోమిన్ పేట సర్పంచుల సంఘం అధ్యక్షులు ఎంకేపల్లి గ్రామ సర్పంచ్ సురేందర్.



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 7(ప్రజాబలం)వికారాబాద్ జిల్లా:**వికారాబాద్/జరగబోయే మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు అఖండ మెజార్టీతో గెలిచి గడ్డం అనన్య వికారాబాద్ మున్సిపల్ చైర్మన్ గా గడ్డం అనన్య కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని మోమిన్ పేట మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు ఎన్కేపల్లి సర్పంచ్ సురేందర్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం వికారాబాద్ మున్సిపాలిటీలోని తనకు కేటాయించిన వార్డుల్లో ఇంటింటికి ప్రచారం చేస్తూ మన జిల్లా ముఖ్యమంత్రి మన నియోజకవర్గ శాసనసభాధిపతి ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ అలాగే మన మున్సిపల్ చైర్మన్ గడ్డం అనన్యతో వికారాబాద్ మున్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని,అందుకే ఓటర్లుఅందరు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు,వికారాబాద్ మున్సిపాలిటీలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, రేషన్ బియ్యం, కొత్త రేషన్ కార్డులు, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్తు, మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడ కాకుండా అనేక సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికి అందుతున్నాయని అన్నారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డి నర్సింలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు



# దోమల నివారణ చర్యలు తీసుకోవాలని ది సిటిజన్స్ కౌన్సిల్



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం 7 ఫిబ్రవరి 2026**నెక్నంపూర్ డివిజన్ పరిధిలోని ఇబ్రహీం బాగ్ చెరువు కలుషితమై దోమలకు నిలయ మైనందున స్థానిక ప్రజలతో కలసి ది సిటిజన్స్ కౌన్సిల్ ఆధ్వర్యములో ధర్నా చేయడం జరిగినది. ప్రత్యయాముగ స్పందించిన మునిసిపల్ అధికారులు వేస్సేల్ల మేడోస్ వారి సహాయ సహకారాలతో దోమల నియంత్రణ చర్యలు చేపట్టడం జరిగినది. చెరువు నీరు మళ్ళీ కలుషితం అయి మొదటికి రాగా గుర్రపు





డెక్కా అదుపులో లేనందు వలన దోమల పెరుగుదల మొదలైందని ది సిటిజన్స్ కౌన్సిల్ సెక్రటరీ షేక్ ఆరిఫ్ మొహమ్మద్, ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు, కోశాధ్యక్షురాలు సుమ నళిని, అజయ్ రెడ్డి, రాంచందర్ రావు, దిలీప్ కక్కడ్, బొడ్డు శ్రీధర్ సభ్యులు, తదితరులు పర్యవేక్షణ గావించడం వలన విషయ వివరణ గావించడం జరిగినది, కావున అధికారులు వెంటనే స్పందించి దోమల నివారణ చర్యలు తీసుకోవాలని, అందుకు వేస్సేల్ల మేడోస్ నివాసితులు పూర్తి మద్దతు ఇవ్వదానికి సంసిద్ధంగా ఉన్నారని ది సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు తెలియ జేసినారు.

# మా చెరువులనూ అభివృద్ధి చేయండి..

### -హైడ్రా ఫోన్ -ఇన్ లో కమిషనర్‌ను కోరిన నగర ప్రజలు
### -దశలవారీ చేపడుతున్నామన్న హైడ్రా కమిషనర్



మా చెరువులో మురుగు నీరు వచ్చి చేరుతోంది.. దుర్గంధభరిత వాతావరణంతో నానా ఇబ్బందులు పడుతున్నాం. గుర్రపు డెక్కపెరిగి దోమలతో కంటిమీద కునుకు లేకుండా గడుపుతున్నాం. పగలూ, రాత్రి అనే తేడా లేకుండా కిటికీలు, తలుపులు బంద్ చేసుకోవాల్సిన పరిస్థితి. మా చెరువుల్లో మురుగు నీరు కలవకుండా చూడండి.. మా చెరువులను కూడా అభివృద్ధి చేయండి-- అంటూ పలువురు శనివారం ఫోన్ - ఇన్ కార్యక్రమంలో హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారితో నగర ప్రజలు విన్నవించుకున్నారు. ప్రతి సోమవారంహైడ్రా ప్రజావాణికి అదనంగా శనివారం నాడు ఫోన్ - ఇన్ కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషమని అభినందించారు. హైడ్రా కార్యాలయం వరకూ రాలేనివారు.. సమస్యలను ఫోనులో చెప్పుకునే అవకాశం ఇవ్వడం సంతోషమన్నారు. శనివారం మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటి గంట వరకూ జరిగిన ఫోన్-ఇన్ కార్యక్రమంలో నేరుగా కమిషనర్ ఫిర్యాదుదారులతో మాట్లాడారు. వారి సమస్యలను విని.. పరిష్కారానికి సంబంధిత అధికారి వివరాలను అందజేశారు. వారం తర్వాత పరిష్కారం కాకుంటే నేరుగా తనకు ఫోను చేయాలని ఫిర్యాదుదారులను కోరారు. సెలవు రోజుల్లో మినహా.. ప్రతి శనివారం 040-29565750, 040-29565759 ఈ నంబర్లకు ఫోను చేసి సమస్యలను తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లాల నుంచి కూడా కొన్ని ఫోన్లు వచ్చాయి. అక్కడ కూడా చెరువులు ఆక్రమణలకు గురౌతున్నాయని.. వాటిని కాపాడాలని పలువురు కోరారు. ఓఆర్ ఆర్ వరకే హైడ్రా పరిధి అంటూ.. వారికి కమిషనర్ సర్ది చెప్పారు. మొదటి విడత 6 చెరువులు చేపట్టగా.. త్వరలోనే 14 చెరువులను అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు. ఇలా దశలవారీ చెరువులను అభివృద్ధి చేస్తున్నామని హైడ్రా కమిషనర్ వారికి తెలిపారు.

**ఆక్రమణల భరతం పట్టండి..**

చెరువులు సహజ లక్షణాలను కోల్పోయాయని.. వాటిని పునరుద్ధరించాలని ఎక్కువ మొత్తంలో ఫిర్యాదులందాయి. పార్కులు, రహదారులు, ప్రభుత్వ స్థలాలు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలు కబ్జాలకు గురి అవుతున్నాయని, ఫుట్‌పాత్‌లు ఆక్రమణకు గురై.. నడక దారి లేకుండా చేస్తున్నారంటూ నగరం నలుమూలల నుంచి హైడ్రా ఫోన్ ఇన్ కార్యక్రమానికి ఫిర్యాదులు అందాయి. దుండిగల్ మున్సిపాలిటీలోని గాగిలాపూర్‌లో రహదారులను ఆక్రమించి ప్లాట్లు చేసి అమ్ముకుంటున్నారని ఫిర్యాదు చేశారు. ప్రగతి నగర్ వద్ద ఓ పార్కులో ఆలయం కట్టడానికి ప్రయత్నిస్తున్నారని, నాగిరెడ్డి కుంటలోకి మురుగు నీరు చేరకుండా డైవర్ట్ కాలువ నిర్మాణ పనులు ఆగిపోయాయని.., మాధాపూర్‌లోని సున్నం చెరువు వద్ద పేరుకు వంద అడుగుల రహదారి ఉన్నా.. మొత్తం నీటి ట్యాంకర్లతో ఆ రోడ్డు అంతా రాకపోకలకు ఇబ్బందిగా మారిందని ఫోనులో ఆయా ప్రాంతాల నుంచి ఫిర్యాదులందాయి. బడా నిర్మాణ సంస్థలకు చెందిన వారు.. వరద కాలువలను దారి మళ్లించడమే కాకుండా కబ్జాలకు పాల్పడుతున్నారని పలు ప్రాంతాల నుంచి ఫిర్యాదులందాయి. అత్తాపూర్లో 33 గుంటల ప్రభుత్వ భూమితో పాటు.. 900 గజాల పార్కు స్థలం కబ్జాకు గురైందని.. అక్కడ నిర్మాణాలు రాకముందే అడ్డుకోవాలని సూచించారు. ఆక్రమణదారులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించవద్దని కోరారు. ఇలా శనివారం కార్యక్రమంలో 36 మందితో హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు మాట్లాడి వారి సంస్యలు తెలుసుకున్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి మిమ్మల్ని కంటికి రెప్పలా కాపాడుకుంటాను



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి 7 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** జోగిపేట మున్సిపాలిటీలో 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి, తుపాకుల మీనా సునీల్ కుమార్, ఇంటింటి ప్రచారంలో 9వ వార్డులో గడపగడపకు తిరుగుతూ, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను ఓటర్లతో వివరిస్తూ, ప్రచారం ముందుకు కదిలింది, ఇంకా వార్డులో ఏమైనా సమస్యలు ఉన్నా, నాకు తెలియజేసి నా దృష్టికి తీసుకువస్తే, మన ప్రియతమ నేత రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, దామోదర్ రాజనర్సింహ దృష్టికి తీసుకువెళ్లి, భారీ నిధులను తీసుకువచ్చి, వార్డును ఆదర్శవంత కాలనీగా తీర్చిదిద్దరమే, నా ఆశయం, నా కల,అందుకే మీ అందరికీ విజ్ఞప్తి చేయదలచుకున్న, గతంలో ఉన్న వారిని చూశారు, ఇప్పుడు వచ్చే వ్యక్తిని కూడా చూడండి, ఆగండి, ఆలోచించండి, ఆలోచించి మీ అమూల్యమైన ఓటు చేయి గుర్తుకు ఓటు వేసి, భారీ మెజారిటీతో గెలిపించగలరని, మీకు ఏ సమస్యలు వచ్చిన వాటిని పరిష్కరించే దిశగా, ముందుకు కదులుతాను, మిమ్మల్ని కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత నాది, ఓటు వేసి గెలిపించుకునే బాధ్యత మీది, ఈ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించి, మంత్రి దామోదర్ కు ఈ గెలుపు గిఫ్ట్ గా ఇవ్వాలని, వార్డు ప్రజలను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను, అన్నారు,ఈ కార్యక్రమంలో తుపాకుల సునీల్ కుమార్, శేఖర్, కన్నా, అనిల్, రాజ్, పుట్నాల బాలరాజ్, మైనుద్దీన్, కైసర్, సుధాకర్, రెడ్డిపల్లి శ్రీనివాస్, సాయికిరణ్ కుమార్, మెహబూబ్, వినోద, షబానా, మైనార్టీ సోదరి సోదరీమణులు, కాలానికి చెందిన ఓటర్లు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.....



# ఈ నెల 9న ప్రజావాణి రద్దు...



## జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 7(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/ఈ నెల 9వ తేదీ (సోమవారం) నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య నేడొక ప్రకటనలో తెలిపారు,జిల్లా అధికారులు మున్సిపల్ ఎన్నికల విధులలో నిమగ్నమై ఉన్నందున,ఈ నెల 9న (సోమవారం) ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు,ఇట్టి విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి సహకరించాలని కలెక్టర్ కోరారు.

# ఈసారి బిజెపికి అవకాశం ఇవ్వండి
## అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా
## 13వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి మ్యాదరి పాపయ్య



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి 7 ప్రజాబలం సంగారెడ్డి జిల్లా :** గత ప్రభుత్వ హయాంలో రెండు పర్యాయాలుగా, జోగిపేట మున్సిపాలిటీలో, ఎలాంటి అభివృద్ధి జరగలేదని, తనకి ఓటేసి గెలిపిస్తే, వార్డుని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని, 13,వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి మ్యాదరి పాపయ్య అన్నారు, మున్సిపాలిటీ పరిధిలోని,, 13 వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చి, ఈ వార్డుకి చేసిందేమీ లేదన్నారు, తాను గెలిస్తే వార్డులో రోడ్ల సౌకర్యం, వార్డులో నెలకొన్న డ్రైనేజీ, త్రాగునీరు, రోడ్డు, తో పాటు, వీధిలైట్ల, పునరుద్ధరణ చేస్తానని, ప్రజలకు హామీ ఇస్తున్నట్లు తెలిపారు, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ద్వారానే, జోగిపేట మున్సిపాలిటీ, అభివృద్ధి చెందుతుంది అన్నారు, ఈసారి వార్డు ప్రజలు తనకు అవకాశం ఇచ్చి, బిజెపి కమలం పువ్వుకు ఓటు వేసి గెలిపించాలని, కోరుతున్నామని అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి రాజు, నవాబు గారి భూమయ్య, శివ చందర్, మధు రెడ్డి, మల్లేశం, రాజు, సుజిత్ కుమార్, ప్రణీత్, జయరాం, లీగల్ ఇన్చార్జి చంటి ప్రభు, ఆందోల్ అసెంబ్లీ కన్వీనర్ రుద్రారం మల్లేశం, చక్రి, పాల్గొన్నారు.....

# ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీలో మంత్రి ఎన్నికల ప్రచారం
## ఆందోల్,-జోగిపేట మున్సిపాలిటీలో ఇంటింటికి ప్రచారం చేపట్టారు



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి 7 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** ఆందోల్-జోగిపేట,మున్సిపాలిటీ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో, తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ, శనివారం, ఆందోల్ -జోగిపేట,మున్సిపాలిటీలో, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులతో కలిసి, విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు, జోగిపేట మున్సిపాలిటీలో ఇంటింటికి ప్రచారం చేపట్టారు, ఓటర్లతో కలిసి, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి, మహిళలకు వడ్డీ లేని రుణాలు, విద్య, వైద్య రంగాల,అభివృద్ధికి చేస్తున్న



కృషిని వివరించారు, ఆందోల్ -జోగిపేట మున్సిపాలిటీని, విద్య, వైద్య, కేంద్రాల అబ్,గా అభివృద్ధి చేస్తున్నామన్నారు, జోగిపేటలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను, అన్ని వార్డులలో, భారీ మెజారిటీతో గెలిపించాలని, కార్యకర్తలను పార్టీ శ్రేణులను, మంత్రీ దామోదర్ రాజనర్సింహ కోరారు.......

# పోలింగ్ సిబ్బందికి శిక్షణ తరగతులు...
## పోలింగ్ విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి:అదనపు కలెక్టర్ పాండు.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 7(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 11న చేపట్టనున్న పోలింగ్ ప్రక్రియపై ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ పాండు సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, ముందుగానే నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు,సంగారెడ్డిలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ నిర్వహణ విధులపై మాస్టర్ ట్రైనర్ చే శనివారం రెండవ విడత శిక్షణ తరగతులను నిర్వహించి అవగాహన కల్పించారు,శిక్షణ తరగతులను సందర్శించిన సందర్భంగా అదనపు కలెక్టర్ పాండు పీ.ఓ, ఏ.పీ.ఓలకు కీలక సూచనలు చేశారు,హ్యాండ్ బుక్ లో పొందుపర్చిన అంశాలను క్షుణ్ణంగా చదివి పోలింగ్ విధులపై స్పష్టమైన అవగాహన ఏర్పర్చుకోవాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సజావుగా పోలింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. శిక్షణ తరగతులను చక్కగా ఆకళింపు చేసుకోవాలని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనల గురించి తెలుసుకోవాలన్నారు,పి.ఓలు, ఏపీవోలు చేపట్టాల్సిన చర్యలు, నిర్వర్తించాల్సిన బాధ్యతల గురించి క్లుప్తంగా వివరించారు,శిక్షణ తరగతులలో పీ.ఓలు, ఏ.పీ.ఓలు, స్థానిక అధికారులు పాల్గొన్నారు,జిల్లాలో ఎన్నికలు జరగనున్న అన్ని మున్సిపాలిటీలలో శనివారం పి ఓ,ఏపీఓలకు శిక్షణ తరగతులను నిర్వహించారని,ఈ శిక్షణ తరగతులకు 1298 మంది పి ఓ లు, ఏ పీ ఓ లు హాజరైనట్లు ఎన్నికల శిక్షణా తరగతుల నోడల్ అధికారి రామాచారి తెలిపారు.

# ఒడిశా గవర్నర్‌తో తెలంగాణ మీడియా ప్రతినిధి బృందం భేటీ

## ఒడిశా ప్రగతిశీల వృద్ధితో రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు: గవర్నర్ డాక్టర్ హరిబాబు కంభంపాటి



06 FEB 2026 by PIB Hyderabad
పీఐబీ నేతృత్వంలో తెలంగాణ మీడియా ప్రతినిధి బృందం ఈ రోజు లోక్ భవన్‌లో ఒడిశా గవర్నర్ డాక్టర్ హరిబాబు కంభంపాటిని కలిసింది. ప్రతినిధి బృందాన్ని సాదరంగా స్వాగతించిన గవర్నర్... ఒడిశా అభివృద్ధి ప్రయాణం, జాతీయ పురోగతికి పెరుగుతున్న ఒడిశా సహకారం గురించిన విశేషాలను పంచుకున్నారు.

మీడియా ప్రతినిధులను ఉద్దేశించి గవర్నర్ మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా ఒడిశా సుస్థిర వృద్ధిని కొనసాగిస్తోందని, రాష్ట్ర ఆర్థిక పునాదులను బలోపేతం చేసుకుంటోందని అన్నారు. మిగులు ఆదాయం గల రాష్ట్రంగా ఒడిశా గుర్తింపు పొందిందనీ, జాతీయ స్థాయిలోనూ ప్రత్యేక గుర్తింపును ఏర్పరచుకుందని ఆయన పేర్కొన్నారు. ఒడిశా అభివృద్ధి ప్రయత్నాల్లో కేంద్ర ప్రభుత్వ నిరంతర మద్దతునూ గవర్నర్ ప్రత్యేకంగా ప్రస్తావించారు.

రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రధాన మౌలిక సదుపాయాల కార్యక్రమాలను డాక్టర్ కంభంపాటి ప్రముఖంగా ప్రస్తావించారు. అన్ని జిల్లాలకు రైల్వే కనెక్టివిటీని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనేక ముఖ్యమైన జాతీయ రహదారులు ఒడిశా మీదుగా వెళుతున్నాయని ఆయన పేర్కొన్నారు. మొత్తం రూ. 1.30 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులతో హైవేలు, రైల్వేలకు సంబంధించిన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు ప్రస్తుతం అమలులో ఉన్నాయని ఆయన అన్నారు. ఇటీవల ప్రకటించిన సెమీకండక్టర్ ప్రాజెక్ట్, జాతీయ జలమార్గం-5 వంటి ప్రాజెక్టులతో రాష్ట్ర అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని గవర్నర్ పేర్కొన్నారు.

ఒడిశా సహజ వనరుల ప్రయోజనాలను గురించి గవర్నర్ ప్రస్తావిస్తూ... రాష్ట్రం పొడవైన తీరప్రాంతాన్ని కలిగి ఉందని తెలిపారు. పారాదీప్, ధమ్రా, గోపాల్‌పూర్ వంటి కీలక ఓడరేవులను ఒడిశా కలిగి ఉందనీ, బలమైన కనెక్టివిటీ నెట్‌వర్క్‌లు వీటికి మద్దతునిస్తున్నాయని అన్నారు. ఒడిశాలో బొగ్గు, ఇనుప ఖనిజం, బాక్సైట్, మాంగనీస్, క్రోమైట్ వంటి ఖనిజ వనరులు సమృద్ధిగా ఉన్నాయనీ, ఇవి వేగవంతమైన పారిశ్రామిక వృద్ధికి దోహదం చేస్తున్నాయని ఆయన వివరించారు. "మైనింగ్, పారిశ్రామిక కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయాన్ని అభివృద్ధి పనులకు సమర్థంగా ఉపయోగిస్తున్నారు" అని ఆయన తెలిపారు.

వ్యవసాయ రంగంలో పురోగతిని ప్రధానంగా ప్రస్తావించిన గవర్నర్... చిరు ధాన్యాల ఉత్పత్తి, వినియోగంలో ఒడిశా దేశంలోని అగ్రగామి రాష్ట్రాల్లో ఒకటిగా అవతరించిందని పేర్కొన్నారు. వ్యవసాయ వృద్ధిని, రైతుల జీవనోపాధిని బలోపేతం చేయడానికి అనేక వినూత్న కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.

ఒడిశా రాష్ట్ర గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని ప్రశంసిస్తూ... ఒడిశా హస్తకళలు, చేనేత ఉత్పత్తులు దాని ప్రత్యేక గుర్తింపును ప్రతిబింబిస్తాయని డాక్టర్ కంభంపాటి వ్యాఖ్యానించారు. సంబల్‌పురి చీరలు, మానియాబంధ, గంజాం చేనేత వస్త్రాలు, కోట్‌పాడ్ వస్త్రాలు, ఇత్తడి, బెల్-మెటల్ వర్క్స్, కటక్ ఫిలిగ్రీ, పిపిలి అప్లిక్ (చాందువా), రఘురాజ్‌పూర్ పట్టచిత్రాలకు దేశవిదేశాల్లోనూ విస్తృత గుర్తింపు, డిమాండ్ ఉందని గవర్నర్ తెలిపారు.

విద్య, నైపుణ్యాభివృద్ధికి ప్రధాన కేంద్రంగా భువనేశ్వర్ వేగంగా అభివృద్ధి చెందుతోందని గవర్నర్ పేర్కొన్నారు. ఐఐటీ, ఎయిమ్స్, నైసర్, వరల్డ్ స్కిల్ సెంటర్ వంటి సంస్థలు రాజధాని చుట్టుపక్కల ఏర్పాటయ్యాయనీ, రాష్ట్ర సమగ్ర వృద్ధికి అనుకూలమైన వ్యవస్థను అవి సృష్టిస్తున్నాయని ఆయన వివరించారు.



పీఐబీ హైదరాబాద్ మీడియా కమ్యూనికేషన్ ఆఫీసర్ వర్గంటి గాయత్రి నేతృత్వంలోని తెలంగాణ మీడియా ప్రతినిధి బృందం ఒడిశా అభివృద్ధి పట్ల ప్రశంసలు వ్యక్తం చేసింది. ఒడిశా రాష్ట్ర పర్యటన అనుభవాలను పంచుకుంది.

పీఐబీ భువనేశ్వర్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ మహేంద్ర ప్రసాద్ జెనా, మీడియా అండ్ కమ్యూనికేషన్ ఆఫీసర్ శ్రీ స్వాధిన్ శక్తి ప్రసాద్, లోక్ భవన్ సీనియర్ అధికారులు ఈ భేటీలో పాల్గొన్నారు.

# న్యాయానికి ప్రాప్తి అనేది మౌలిక మానవ హక్కు: ఐసీఎఫ్ఏఐ లా స్కూల్ అతిథి ఉపన్యాసంలో జస్టిస్ పి. సామ్ కోషీ




**ఫిబ్రవరి 07 హైదరబాద్ (ప్రజాబలం ప్రతినిధి)** ఐసీఎఫ్ఏఐ లా స్కూల్, ఐఎఫ్‌హెచ్‌ఈ, హైదరాబాద్‌లోని లీగల్ ఎయిడ్ సొసైటీ ఆధ్వర్యంలో "న్యాయానికి ప్రాప్తి: ప్రభావం మరియు సవాళ్లు" అనే అంశంపై 2026 ఫిబ్రవరి 7న అతిథి ఉపన్యాసం నిర్వహించబడింది. ఈ ఉపన్యాసాన్ని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి మరియు తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ అయిన గౌరవనీయులు శ్రీ జస్టిస్ పి. సామ్ కోషీ గారు అందించారు.

ఈ కార్యక్రమానికి స్వాగత ప్రసంగాన్ని ఐసీఎఫ్ఏఐ లా స్కూల్, హైదరాబాద్ డీన్ ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డి గారు నిర్వహించారు. న్యాయానికి ప్రాప్తి మౌలిక హక్కు అని, ఈ ఉపన్యాసం ఉద్దేశ్యాన్ని ఆయన వివరించారు. అనంతరం డైరెక్టర్ ప్రొఫెసర్ ఆర్. రవిశేఖర్ రాజు గారు ప్రారంభ ప్రసంగం చేస్తూ, సంస్థలోని ఉచిత న్యాయ సహాయ కేంద్రం నిర్వహిస్తున్న కార్యక్రమాలు, సాధించిన విజయాలు మరియు అందిస్తున్న సేవలను వివరించారు.

తన ఉపన్యాసంలో గౌరవనీయులు జస్టిస్ పి. సామ్ కోషీ గారు న్యాయానికి ప్రాప్తి మన రాజ్యాంగంలోని అత్యంత ముఖ్యమైన అంశమని తెలిపారు. న్యాయ పాలనను మనం నాగరిక సమాజానికి మూలస్తంభంగా భావిస్తున్నప్పటికీ, న్యాయం నిజంగా అందరికీ అందుబాటులో ఉందా లేదా కొద్దిమందికే పరిమితమైందా అనే విషయాన్ని ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయానికి ప్రాప్తి అనేది కేవలం కోర్టును చేరుకోవడం లేదా న్యాయవాదిని పొందడమే కాదు, అది మౌలిక మానవ హక్కు అని, దేశంలోని అత్యంత దూర ప్రాంతాల్లో ఉన్న ప్రజలకూ చేరాలని ఆయన పేర్కొన్నారు.

న్యాయానికి ప్రాప్తి జీవన హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛ హక్కు మరియు సమానత్వ హక్కుల్లో ఒక అంతర్భాగంగా మారిందన్నారు. ఐక్యరాజ్యసమితి స్థిరమైన అభివృద్ధి లక్ష్యం--16 ప్రకారం కూడా ఇది ముఖ్యమైన అంశమని తెలిపారు. ఇది దేశం తన పౌరుల పట్ల చూపే నిబద్ధతకు ప్రధాన ప్రమాణమని చెప్పారు. ప్రతి పౌరుడికి సమాన న్యాయావకాశాలు కల్పించాల్సిన రాజ్యాంగ బాధ్యత శాసనసభ్యులు మరియు న్యాయవ్యవస్థపై ఉందన్నారు.




న్యాయానికి ప్రాప్తి సులభంగా ఉన్నప్పుడు అది మార్పును తీసుకువస్తుందని ఆయన అన్నారు. కాగితాలపై ఉన్న హక్కులను వాస్తవ జీవితంలో అమలు చేయడానికి ఇది వంతెనగా పనిచేస్తుంది. వెనుకబడిన వర్గాలకు తమ హక్కుల కోసం పోరాడే శక్తిని ఇస్తుంది. ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకాన్ని పెంచుతుంది. ఈ నమ్మకం లేకపోతే ప్రజలు స్వయంగా న్యాయం చేసుకోవడానికి ప్రయత్నించి అశాంతికి దారితీయవచ్చని హెచ్చరించారు. ప్రజాప్రయోజన వ్యాజ్యాలు (పిఐఎల్) వంటి విధానాలు బానిస కూలీలు, పర్యావరణ సమస్యలు, విచారణలో ఉన్న ఖైదీల సమస్యలు వంటి అనేక అంశాలపై న్యాయస్థానాలు చర్యలు తీసుకునేందుకు ఉపయోగపడుతున్నాయని తెలిపారు. సమానమైన, అందుబాటులో ఉన్న న్యాయవ్యవస్థ ఆర్థిక స్థిరత్వానికి కూడా తోడ్పడుతుందని అన్నారు.

అయితే, అనేక మంది ఇప్పటికీ న్యాయాన్ని అందుకోలేని కలగానే చూస్తున్నారని, దీనికి కారణం లోతైన సవాళ్లేనని చెప్పారు. చాలామందికి తమ రాజ్యాంగ హక్కులపై అవగాహన లేకపోవడం వల్ల వారు దోపిడీకి గురవుతున్నారని పేర్కొన్నారు. న్యాయ అవగాహన మాత్రమే సరిపోదని, న్యాయవ్యవస్థ భౌతికంగా కూడా అందుబాటులో ఉండాలని అన్నారు. కోర్టుల భౌతిక సౌలభ్యం, ఆన్‌లైన్ విచారణలు, వర్చువల్ హియరింగ్స్ వంటి మార్పులు పురోగతికి సంకేతాలని తెలిపారు.

ఈ లోపాలను తగ్గించేందుకు ప్రజాకేంద్రిత విధానాన్ని అవలంబించాల్సిన అవసరం ఉందన్నారు. లోక్ అదాలతులు, మధ్యస్థత (మెడియేషన్), సయోధ్య (కన్సిలియేషన్) వంటి ప్రత్యామ్నాయ వివాద పరిష్కార విధానాలను ప్రోత్సహించాలని సూచించారు. ప్రజలకు వారి హక్కులపై అవగాహన కల్పించడం, ఈ-కోర్టులు, డిజిటల్ ఫైలింగ్ వంటి సాంకేతికతను వినియోగించడం ద్వారా భౌగోళిక అవరోధాలను తొలగించవచ్చని చెప్పారు. న్యాయవాదులు లీగల్ ఎయిడ్‌ను దాతృత్వంగా కాకుండా వృత్తి బాధ్యతగా భావించాలన్నారు. న్యాయ విద్యను అందించే సంస్థలు ఈ విషయంలో ముందుండాలని సూచించారు. న్యాయ విద్యార్థులు భవిష్యత్‌లో లీగల్ ఎయిడ్‌ను విస్తరించేందుకు కృషి చేయాలని చెప్పారు. పేదరికం, అవగాహనలేమి, సంక్లిష్టత వంటి అడ్డంకులను తొలగించడం న్యాయమూర్తులు, న్యాయవాదులు, విధాన నిర్ణేతలు, పౌర సమాజం అందరి సంయుక్త బాధ్యత అని అన్నారు.

అదనంగా, ఐసీఎఫ్ఏఐ లా స్కూల్, ఐఎఫ్‌హెచ్‌ఈ విద్యార్థుల కోసం నిర్వహించిన ఇంట్రా-లీగల్ ఎయిడ్ పోటీల విజేతలకు గౌరవనీయులు జస్టిస్ పి. సామ్ కోషీ గారు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఐఎఫ్‌హెచ్‌ఈ యాజమాన్యం నిధులు అందించి, బీబీఏ ఎల్ఎల్‌బీ (హాన్స్.), బీఏ ఎల్ఎల్‌బీ (హాన్స్.), బీఏజే ఎల్ఎల్‌బీ (హాన్స్.) విద్యార్థుల న్యాయ నైపుణ్యాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా నిర్వహించింది.

ఈ కార్యక్రమం లీగల్ ఎయిడ్ సొసైటీ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డా. ఎస్. కన్నన్ గారి కృతజ్ఞతలతో ముగిసింది. అనంతరం జాతీయ గీతం ఆలపించారు.

# మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ ఆధ్వర్యంలో వికారాబాద్ లో ప్రచారం



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి 7 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ ఆధ్వర్యంలో మర్పల్లి మండల నాయకులు వికారాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భారీ ఎత్తున పాల్గొన్నట్టు తెలిపారు ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ వికారాబాద్ పట్టణంలో భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీకి ఓటేసి దాదాపు అన్ని కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని మర్పల్లి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ తెలిపారు ప్రచార కార్యక్రమంలో పట్లూర్ సర్పంచ్ పరుశురాం,కొత్లపూర్ సర్పంచ్ ప్రభాకర్, ఎంపిటిసి రాజు, మురంగపల్లిసురేష్, రాకేష్, మాజీ సర్పంచ్ శంకరయ్య గౌడ్ , సీనియర్ నాయకులు ఉప్పరి నాగేష్, ధరంసింగ్, భారీ మెజార్టీతో గెలుపొందిన వార్డు మెంబర్ యువ నాయకుడు నందు ప్రకాష్,కాశీనాథ్ ,గడ్డం నరసింహులు, పెద్దలు నాయకులు యువకులు, భారీ ఎత్తున ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు పాల్గొన్న ప్రతి ఒక్కరికి మర్పల్లి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ ధన్యవాదాలు తెలిపారు



# అక్రిడిటేషన్ కార్డుల జారీకి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానం

## ఈ నెల 9 నుంచి ఆన్లైన్ లో దరఖాస్తులు సమర్పించాలి

**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఫిబ్రవరి 07:** సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో 2026--28 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, కలెక్టర్ మను చౌదరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి గడువు ఈ నెల 28వ తేదీతో ముగియనున్నందున అర్హత కలిగిన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు.జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను జిల్లా పౌరసంబంధాల అధికారికి సమర్పించాలని సూచించారు.యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ సైటÙhttp://ipr.telangana.gov.in ద్వారా ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.జిల్లా స్థాయిలలో ఆన్ లైన్ దరఖాస్తులను ఈ నెల 9వ తేదీ నుంచి సమర్పించాలని తెలిపారు. అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

# ఓట్ల లెక్కింపు కేంద్రాలకు సెలవు

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం ఫిబ్రవరి 07 :తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం, 2026లో మున్సిపాలిటీలు మరియు మున్సిపల్ కార్పొరేషన్లకు 2వ సాధారణ ఎన్నికల నిర్వహణ కోసం, ఓట్ల స్వీకరణ మరియు లెక్కింపు కేంద్రాలను ఏర్పాటు చేయడానికి ఎంపికైన భవన ప్రాంగణాన్ని తేది: 10.02.2026న పోలింగ్ పార్టీలకు అప్పగించాలని మరియు యెల్లంపేట, అలియాబాద్ మరియు మూడుచింతలపల్లి మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు (అంటే, 13.02.2026 వరకు) సంస్థకు సెలవు ప్రకటించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ఒక ప్రకటనలో తెలిపారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com